


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 9 మార్చి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 137

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. దశమి ఉ.10.44, పునర్వసు రా.2.25, వర్జ్యం మ.2.34 నుంచి 4.09 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు




## వికసిత భారత్‌తో నారీదే
# ప్రధాన భూమిక



- మహిళామణులు వివిధ రంగాలలో రాణిస్తున్నారు
- దేశ పురోగమనంలో ఆద్యంతం మహిళలు కార్యోన్ముఖులు
- అత్యాచారం తరహా క్రూరమైన నేరాల్లో మరణశిక్ష
- ఇప్పటికే చాలా చట్టాలను సవరించాం
- నవసారిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు
- అనంతర బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ

గత పదేళ్లుగా మహిళ భద్రత కోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.

6లో


## ఇందిరమ్మ రాజ్యంలో
# మహిళా సాధికారత

**ఆడబిడ్డలకు అన్నగా మాట ఇస్తున్నా - మహిళలను కోటీశ్వరులను చేస్తా**



- మహిళలను అన్ని రకాలుగా ఆదుకుంటాం
- ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
- బిఆర్ఎస్ మహిళలను పట్టించుకోలేదు
- సోనియాగాంధీ మహిళా రిజర్వేషన్ కోసం కృషి చేశారు
- టన్నెల్ కూలి కూలీలు చనిపోతే
- కెసిఆర్ కుటుంబం పైశాచిక ఆనందం పొందుతున్నారు
- గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ఒరిగిందేమీ లేదు
- ప్రభుత్వ సొమ్మును గత ప్రభుత్వం నడిపిన వాళ్ళు పందికొక్కుల్లా తిన్నారు
- ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు న్యాయం
- సీఎం రేవంత్ రెడ్డి

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేస్తానని అన్నగా మాటిస్తున్నానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీఎత్తున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.



3లో

## రంగన్న మృతదేహానికి
# రీ పోస్టుమార్టం



2లో

- వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి
- తొలుత ఒకసారి పోస్టుమార్టం ఏమీ తేలని వైనం
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు
- రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం
- కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు

## చంద్రబాబే
# బ్రాండ్ అంబాసిడర్

**యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నా**

- విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం
- ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
- వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు, చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వలేం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు గారు అడ్వాంటేజ్ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్ లో మంత్రి పాల్గొన్నారు.



2లో

## అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించిన భారత్



6లో

- నా చర్యల వల్లే సాధ్యమైందన్న ట్రంప్
- ఇప్పటికే అమెరికా వాణిజ్య మంత్రితో పీయూష్ గోయల్ చర్చలు
- అమెరికా నుంచే ఆయుధాలను కొనాలని సూచన

వాషింగ్టన్ అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి భారత్ అంగీకరించిందని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. భారత్ అత్యధిక సుంకాలు విధించే దేశమని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు.

# పోసానికి 20 వరకు రిమాండ్

- పోసానిపై జనసేన నేత శంకర్ ఫిర్యాదు
- విజయవాడ భవానీపురం పీఎస్‌లో కేసు నమోదు
- నిన్న కోర్టులో హాజరుపరిచిన ఏపీ పోలీసులు



2లో

## హైదరాబాద్ అభివృద్ధికి
# తొలి అడుగు



- తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం
- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించుదామన్న భట్టి

వివరాలు-3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం
# పని చేస్తున్నారు



6లో

- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- బీజేపీతో కలిసి పనిచేసే వారిని బహిష్కరిస్తామన్న రాహుల్ గాంధీ
- బాధ్యతలు నెరవేర్చేనంత వరకు అధికారం ఇవ్వాలని అడగకూడదన్న రాహుల్ గాంధీ
- గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని వ్యాఖ్య

## మహిళలే సమాజానికి
# వెన్నెముక



**మంత్రి సారధి**

మహిళలు సమాజానికి వెన్నుము క లాంటి వారిని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల,గృహహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు-2లో

## రహదారుల అభివృద్ధికి
# కేంద్రం కట్టుబడి ఉంది

- తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు
- నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై స్టాలిన్, రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి
- హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్

తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కృా ఎతనిశ్చయంతో పనిచేస్తుందని ఇప్పటికే రూ. 6,280కోట్లు ఖర్చు చేశామని ఉత్తర ప్రాంత రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 18,772 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.



7లో

## పగలు భగ.. భగ..
# రాత్రి చలి



7లో

- మధ్యాహ్నం 35.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- రాత్రి సమయంలో పటాన్‌చెరులో 10.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ నగరంలో భిన్న వాతావరణం నెలకొంది. పగలు ఎండ, రాత్రపూట చలి.. ఇలా.. భిన్న వాతావరణంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల ఈ పరిస్థితి నెలకొంటుందని సంభందిత విభాగం వారు తెలుపుతున్నా.. ప్రజల్లో మాత్రం ఒకింత ఆందోళన, ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.



## డిప్యూటీ సీఎం భట్టికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రతి లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆల్ పార్టీ ఎంపీల సమావేశంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశానికి రావాల్సిందిగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆహ్వానించారు. దీనిపై కిష్రన్రెడ్డి సమాధానమిస్తూ భట్టికి లేఖ రాశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం శనివారం ప్రజాభవన్లో జరుగనుంది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. భట్టి పంపించిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తెలంగాణ అభివృాఎద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కట్టుబడి ఉందని.. చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృాఎద్ధికి తాము కృాఎషి చేస్తూనే ఉంటామని లేఖలో కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని ఇప్పటికే బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న సమస్యలపై పార్లమెంట్లో గళమెత్తేందుకు వీలుగా అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్లో అన్ని పార్టీల ఎంపీల సమావేశం ప్రారంభంకానుంది. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లతో పాటు అన్ని పార్టీల ఎంపీలకు భట్టి స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత

● ఆడబిడ్డలకు అన్నగా మాట ఇస్తున్నా ● మహిళలను కోటీశ్వరులను చేస్తా ● మహిళలను అన్ని రకాలుగా ఆదుకుంటాం ● ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ● బిఆర్ఎస్ మహిళలను పట్టించుకోలేదు ● సోనియాగాంధీ మహిళా రిజర్వేషన్ కోసం కృషి చేశారు ● టన్నెల్ కూలి కూలీలు చనిపోతే కెసిఆర్ కుటుంబం పైశాచిక ఆనందం పొందుతున్నారు : సీఎం రేవంత్ రెడ్డి ● గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ఒరిగిందేమీ లేదు ● ప్రభుత్వ సొమ్మును గత ప్రభుత్వం నడిపిన వాళ్ళు పందికొక్కుల్లా తిన్నారు : డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ● ఇందిరమ్మ ప్రభుత్వం హాయంలోనే మహిళలకు న్యాయం : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేస్తానని అన్నగా మాటిస్తున్నానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో భారీఎత్తున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులను రేవంత్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని సోనియా కృాఎషి చేశారు. మహిళలకు అండగా ఉన్నది ఇందిరమ్మ రాజ్యమే. ప్రతి మండలంలో రైస్ మిల్లులు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నాం. మహిళా సంఘాల వ్యాపారాల్లో పన్ను మినహాయింపులు ఇస్తాం. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ శనివారం పలు అభివృాఎద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీకి వెళ్లిన సీఎం పలు అభివృాఎద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.550 కోట్లతో యూనివర్సిటీ నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల వునరుద్ధరణ పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో భారీఎత్తున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులను రేవంత్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు వారి పైశాచికానందం కోసం నన్ను తిడుతున్నారు. ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే ప్రయత్నం చేయాలి. మంచి సూచనలు ఇవ్వాలి. అంతేకానీ దురుద్దేశంతో విమర్శలు చేస్తే సరికాదు. ఆడబిడ్డలు అన్నగా మాట ఇస్తున్నా. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా. కేసీఆర్ మొదటి టర్మ్లో అసలు మహిళా మంత్రే లేరు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి గెలిపించుకుంటామని చెప్పారు. ఆ తర్వాత మహిళా సంఘాల స్టాల్స్ను మంత్రులతో కలిసి సందర్శించారు. అక్కడే మహిళా పెట్రోల్ బంకుల నమూనాను పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులతో వారి ఉత్పత్తుల గురించి ముచ్చటించారు. వారు తయారు చేసిన రాగి లడ్డూని రేవంత్ రుచి చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ.550 కోట్ల నిధులు కేటాయించాం. అంతర్జాతీయ యూనివర్సిటీలతో విద్యార్థులు పోటీ పడాలి. మహిళా రిజర్వేషన్ కోసం సోనియా గాంధీ కృాఎషి చేశారు. రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలి. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. గత పదేళ్లపాటు ఆడబిడ్డలకు గ్రహణం పట్టింది. వారి ఆశీర్వాదంతోనే గ్రహణం తొలగిపోయింది. ఇప్పుడు ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడ్డారు. కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం కావాలని మహిళలు కోరుకున్నారు. 65 లక్షల మంది ఆడవారు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణను స్వయం సహాయ సంఘాలకు అప్పగించాం. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యతా వారికే అప్పగించాం. ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన కష్టం కాదు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీపడేలా చేస్తాం. ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా చేస్తాం. తెలంగాణ ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు మహిళలు యజమానులు.మహిళలు రాణించాలంటే చదువుకోవాలన్న రేవంత్ రెడ్డి మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడి అవకాశం ఇస్తే మహిళలు నిరూపించుకుంటారని వ్యాఖ్యఅదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు రాణించాలంటే చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నూతన భవన నిర్మాణాలకు, చారిత్రక కట్టడాల వునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారని ఆయన అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీ కే దక్కుతుందని, గత ప్రభుత్వంలో మహిళలకు సాధికారత పథకాలు సాగించకపోగా ప్రభుత్వ సొమ్మును కేసీఆర్ కుటుంబం పందికొక్కుల మెట్లు అనే ఆరోపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వ హాయంలో ప్రజాపాలనలో మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ అభివృద్ధికి తొలి అడుగు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృాఎద్ధి ప్రాజెక్ట్ వంటి ప్రధాన అంశాలపై చర్చించిన తెలంగాణ ఎంపీలు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం హామీలు, వివిధ పనులకు సంబంధించి నిధుల మంజూరు, అనుమతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృాఎద్ధి ప్రాజెక్ట్, బేవు ఘాట్పు గాంధీ సరోవర్గా అభివృాఎద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిష్రన్రెడ్డి, బండి సంజయ్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృాఎద్ధి, మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృాఎద్ధి ప్రాజెక్ట్, బేవు ఘాట్పు గాంధీ సరోవర్గా అభివృాఎద్ధి చేయడం, గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్ రూపొందించారు. వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఎస్సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీ కండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష నిర్వహించారు. పీఎస్డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్-ఏ, బీ, సీ కింద కేటాయింపు చేశారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్- మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్పీవీల రుణ వునర్నిర్మాణం చేపట్టాల నిర్ణయించారు. వర్తించే ఇంటర్తో జి ఓ టి సి కి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి చేశారు. ఏపీ వునర్వ్యవస్థీకరణ చట్టం కింద జి ఓ టి జి కి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన, ఏపీ బిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన చేశారు. ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి, తెలంగాణలో విమానాశ్రయాల అభివృాఎద్ధి, రాష్ట్రంలో రైళ్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం, పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు తోపాటు అన్నవర్ద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేయాలనే విషయాలను పొందుపరిచారు.

## పగలు భగ.. భగ.. రాత్రి చలి.. భిన్న వాతావరణం

● మధ్యాహ్నం 35.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు ● రాత్రి సమయంలో పటాన్చెరులో 10.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో భిన్న వాతావరణం నెలకొంది. పగలు ఎండ, రాత్రపూట చలి.. ఇలా.. భిన్న వాతావరణంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల ఈ పరిస్థితి నెలకొంటుందని సంభందిత విభాగం వారు తెలువుతున్నా.. ప్రజల్లో మాత్రం ఒకింత ఆందోళన, ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. భానుడి భగ భగతో ప్రజలు అల్లాడిపోతున్న నగరవాసులు రాత్రపూట చలితో ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్లో పగలు 35.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవగా, పటాన్చెరు ప్రాంతంలో రాత్రపూట అత్యల్పంగా కనిష్ఠ ఉషోగ్రతలు 10.2, రాజేంద్రనగర్లో 11 డిగ్రీలు నమోదయ్యాయి. రాత్ర సమయంలో ఉత్తర, ఈశాన్య దిశగా వీస్తున్న గాలుల ప్రభావంతో పలు ప్రాంతాల్లో 10-16 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్ర సమయంలో దుండిగల్-15.4, బేగంపేట- 16.2, హకీంపేట- 19.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండురోజుల పాటు నగరంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గంటకు 2-6 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయని పేర్కొన్నారు. 9వ తేదీ తర్వాత పగటి ఉష్ణోగ్రతలు 1-2 డిగ్రీలు పెరుగుతాయన్నారు.

# అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మాపై సీతక్క ఫైర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై మరోసారి విరుచుకుపడ్డారు మంత్రి సీతక్క. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎంపీలు డుమ్మాకొట్టారు. దీనిపై సీతక్క స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపైప విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సస్ ఫార్ములా చెప్పాలన్నారు. ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావుల వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే





చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారు అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పొజిటివ్గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అభివృాఎద్ధి గురించి ఇక నుంచి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోవాలని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృాఎద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్ లో ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృాఎద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణమ్న శనివారం హైదరాబాద్లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగులో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృాఎషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణమ్కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు. ఏపీలో ఐదు డివిజన్లు ఉన్నాయని హైదరాబాద్ తర్వాత పెద్ద మహ నగరం వరంగల్కు ఎయిర్పోర్ట్ వచ్చిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్కు ఎయిర్పోర్ట్ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ను అభివృాఎద్ధి చేస్తామని చెప్పి మాటలతో కోటలు కట్టింది కానీ ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్కు ఇండస్ట్రీస్ రాలేదు రావాల్సినటువంటి ఎయిర్పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృాఎషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృాఎద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్తో సహ తదితర అంశాలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణమ్న విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి కొండా సురేఖ చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృాఎద్ధిపై దృాఎష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృాఎద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ను అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంతడ్డి చేయాలనుకుంటున్నారని అన్నారు. వరంగల్లో ఎయిర్పోర్ట్ కలసాకారం అవుతున్న వేల దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణమ్న కోరామని అన్నారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణమ్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృాఎతజ్ఞతలు తెలిపారు. పాండురంగావురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ను సారపాక (భద్రాచలం)వరకు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు,పెనుబల్లి నుంచి కొండపల్లి వరకు కొత్త రైల్వేలైన్లు మంజూరు చేయాలని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు.

## దమ్ముంటే చర్చకు ఢిల్లీకి రండి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని సవాల్ విసిరారు. అభివృాఎద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం, రేవు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీ లో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ- బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృాఎద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృాఎద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు. స్టాలిన్ ను , అయన కొడుకుని కనమనండి పిల్లల్ని ముందు అని బీజేపీ ఎంపీ రఘునందన్రవు వ్యాఖ్యానించారు.

# రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కృాఎతనిశ్చయంతో పనిచేస్తుందని ఇప్పటికే రూ. 6,280కోట్లు ఖర్చు చేశామని ఉత్తర ప్రాంత రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 18,772 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అందజేస్తే మిగిలిన నిర్మాణాలు కూడా త్వరగా నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు. భూముల అందజేతలోనే జాప్యం జరుగుతుందని వివరించారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశంలో జాతీయ రహదారులు, కనెక్టివిటీలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పనులు 95 శాతం పూర్తి అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ పోజిషన్ ద్వారా అందించాల్సిన భూమిని అందించకపోవడంతోనే నిర్మాణంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువెళ్లామని, మరోమారు సీఎంకు లేఖ రాస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో పది జాతీయ రహదారులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభానికి రానున్నారని చెప్పారు. అంతేగాక మరిన్ని రహదారులు, కనెక్టివిటీ దారులపై ఆయనకు వివరించానని, కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్ హెచ్ 44, 167, 202, 565, 65, 365ఎ, 61 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చుట్టు ప్రాంతాలను ఇతర రాష్ట్రాలతో కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే పనులు చేపట్టామని దాదావు పనులు పూర్తి కావచ్చయన్నారు. ఆయా చోట్ల రాష్ట్ర ప్రభుత్వం భూములు అందించకపోవడంతో ఆలస్యం జరుగుతుందన్నారు. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరులేన్ల విస్తరణ రూ. 300 కోట్లతో పూర్తయ్యిందన్నారు. నగరం నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రజలకు సిగ్నల్స్ ఫ్రీ గా ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అంబర్ పేట్ ఫ్లై ఓవర్ కింద రోడ్డు నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ ద్వారా భూమిని అప్పగిస్తే ఈ పనులు మొదలు పెడతామన్నారు. మహబూబ్ నగర్ జడ్చర్ల, మిర్యాలగుడ, నకిరేకల్నాగార్జునసాగర్, హైదరాబాద్పూణే, కోదాడఖమ్మం, నిర్మల్ ఖానాపూర్, మంచిర్యాల రేపల్లెవాడ, మహబూబ్ నగర్చించోలి, మహబూబ్ నగర్కల్వకుర్తి లాంటి అనేక జాతీయ రహదారి పనులు పూర్తి కావచ్చాయని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తాము ఎలా నెరవేరుస్తామని, ఇంటింటికి స్వదస్తూరితో పోస్టులు పంపి మరీ ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలను నిసిగ్గుగా మోసం చేసే విధానాలకు తెరదీస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు.

కేంద్రం ఇచ్చిన హామీలు, ప్రాజెక్టులు వందకు వంద శాతం పూర్తి చేస్తుందని అందులో ఏవైనా అనుమానాలు ఉంటే అడగాలని అన్నారు. అంతేగాని సోనియా, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీలతో తమకు సంబంధం ఏమిటని నిలదీశారు. కోచ్ ఫ్యాక్టరీపై అసత్యాలు, అప్పులపై ఏడువులు, హామీలపై దాటవేత ధోరణి, భాషపై అబద్ధాలు ఇదే ఈ పార్టీల, వ్యక్తుల అసలైన విధానమని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణకు ఉన్న అప్పులను చూసి తనకు తిండి కూడా ఒంటబట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్న మాటలపై కిషన్ రెడ్డి కౌంటర్ అటాక్ చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ హయాంలోనే రూ. 7.50 లక్షల కోట్ల అప్పు ఉందని పలు సందర్భాలలో స్వయానా సీఎం రేవంత్ రెడ్డియే తెలిపారని, ఇప్పుడేమో తనకు అప్పు ఇంతగా ఉందని తెలియదని అనడం ఏంటని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, ప్రకటించిన అన్ని



పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాజెక్టులు వారే నిర్వహించాలని కూడా తెలియదా? అని నిలదీశారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశం కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ విధానాలపై విరుచుకుపడ్డారు. ఎంఎంటీఎస్ పై చేతులెత్తేశారు. రిజినల్ రింగ్ రోడ్డుకు కూడా కేవలం రూ. 100 కోట్లు మాత్రమే డిపాజిట్ చేశారని, తమ ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చేతులెత్తేశారని, అయినా పనులు ఆగవద్దని తాను కేంద్రాన్ని కోరానని చెప్పారు. తానింతవరకూ ఈ విషయం బయట పెట్టలేదన్నారు. ఇప్పుడు సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నానని అన్నారు. ఎంఎంటిఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1200 కోట్లు కేటాయించలేక రెండేళ్లు ప్రాజెక్టు మూలన పడితే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టు ప్రారంభించేలా చొరవ తీసుకున్నానని చెప్పారు. ఈ రోజు వరకు కూడా ఆ నిధులు అందలేదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల దృాఎష్ట్యా తాము ఏ మాత్రం వెనక్కు జరగబోమన్నది ఈ విషయాలతో ఋజువవుతుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మోది మార్క్ తో సూపర్ పవర్ గా భారత్!

మోది ప్రధానమంత్రి అయ్యాక భారత్ దౌత్య సంబంధాలు గణనీయంగా మెరుగయ్యాయి. ఒకపక్క అమెరికా, రష్యా, చైనా,జపాన్ లాంటి శక్తివంతమైన దేశాలతో మిగిలిన ప్రపంచం ఎటువంటి వైఖరి ప్రదర్శించినా సరే, భారత్ మాత్రం లౌక్యంగా స్నేహాన్ని మాత్రమే వృద్ధి చేసుకుంటూ వస్తూ ఉంది. ట్రంప్ మిగిలిన దేశాలతో ఎంత దూకుడుగా వ్యవహరించినా సరే భారత్ తో మాత్రం స్నేహంగా ఉండటానికి కారణం మోది అనే చెప్పక తప్పదు. అలాగే రష్యా,చైనా,జపాన్ దేశాలతో కూడా మోది స్నేహ పూర్వక వాతావరణాన్నే కొనసాగిస్తూ ఉన్నారు. ముందుగా అమెరికా విషయానికి వస్తే ,భారతదేశం మరియు అమెరికా మధ్య సంబంధాలు గత పదేళ్లుగా గణనీయంగా మెరుగయ్యాయి. రాజకీయ, ఆర్థిక, రక్షణ, సాంకేతిక మరియు మానవతా రంగాల్లో ఈ రెండు దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయి. ప్రధానంగా 2014 నుండి 2024 వరకు జరిగిన పరిణామాలను పరిశీలిస్తే, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడినట్లు స్పష్టమవుతుంది. భారతదేశం–అమెరికా సంబంధాలకు బలమైన పునాదులు 20వ శతాబ్దపు చివరలలోనే వేశారు. 2000లలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం పెరిగింది. 2014లో నరేంద్ర మోదీ భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నూతన భాగస్వామ్యానికి శ్రీకారం చుట్టారు. 2016లో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, భారతదేశం–అమెరికా సంబంధాలు మరింత ముందుకు సాగాయి. 2021లో జో బైడెన్ అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత, ఈ సంబంధాలు కొనసాగుతూ మరింత బలపడ్డాయి. భారతదేశం–అమెరికా రక్షణ సహకారం గణనీయంగా అభివృద్ధి చెందింది. అమెరికా భారత్కు అత్యాధునిక ఆయుధాలు, రక్షణ సాంకేతికతను అందించేందుకు అంగీకరించింది. అమెరికా, భారతదేశం ప్రధాన వాణిజ్య భాగస్వాములుగా ఉన్నారు. 2022 నాటికి ఇరు దేశాల మధ్య వాణిజ్య విలువ 190 బిలియన్ డాలర్లకు చేరుకుంది.అమెరికా భారతదేశానికి విస్తృతమైన పెట్టుబడులు అందించింది, ముఖ్యంగా సాఫ్ట్వేర్, ఐటీ, ఫార్మా, మరియు తయారీ పరిశ్రమల్లో. భారత ఐటీ నిపుణులకు హెచ్ వన్ బి వీసా అవకాశాలను మెరుగుపరిచేలా అమెరికా పాలసీ సడలింపులు చేసింది.2023లో అమెరికా ప్రభుత్వం భారతీయ విద్యార్థులకు ఎఫ్ వన్ వీసా సదుపాయాలను మెరుగుపరిచింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ,అమెరికా నాసా కలిసి నిసార్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశాయి.ఫైవ్ జి, ఏ ఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో భారత్, అమెరికా సంయుక్తంగా పరిశోధనలు నిర్వహిస్తున్నాయి. 4 మిలియన్లకు పైగా భారతీయ అమెరికన్లు అమెరికాలో నివసిస్తున్నారు.భారతీయ అమెరికన్లు రాజకీయ, ఆరోగ్య, వ్యాపార, టెక్నాలజీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.అమెరికాలో సుందర్ పిచాయ్ (గూగుల్ సి ఈ వో ), సత్య నాదెళ్ల (మైక్రో సాఫ్ట్ సియివో), పరాగ్ అగర్వాల్ (ట్విట్టర్ మాజీ సి ఈ వో) లాంటి భారతీయులు ప్రాధాన్యత సాధించారు. ఇండో–పసిఫిక్ భద్రత విషయంలో భారత్, అమెరికా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. కొన్ని సందర్భాల్లో టారిఫ్, వాణిజ్య పరిమితులు సమస్యలుగా మారాయి. రష్యాతో భారతదేశ సంబంధాలు అమెరికా విధానానికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిపై భారత్ను ఒత్తిడికి గురిచేయలేదు. భారతదేశం–అమెరికా సంబంధాలు గత 10 ఏళ్లుగా నిరంతరం బలపడుతూ, వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారాయి. రక్షణ, ఆర్థిక, సాంకేతిక, విద్యా, మానవతా రంగాల్లో పరస్పర సహకారం పెరుగుతూ వస్తోంది. భవిష్యత్తులో ఈ దేశాలు మరింత సహకారాన్ని పెంచుకుని, ప్రపంచ స్థాయిలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇక చైనా విషయానికి వస్తే, భారతదేశం మరియు చైనా మధ్య సంబంధాలు గత పదేళ్లుగా మిశ్రమ ధోరణిని ప్రదర్శించాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో, ఈ రెండు దేశాలు ఆర్థిక, రాజకీయ, రక్షణ, సాంస్కృతిక రంగాల్లో అనేక మార్పులను చూశాయి. సహకారంతో పాటు సవాళ్లను ఎదుర్కొంటూ, సంబంధాలను సమతుల్యంగా నిర్వహించేందుకు ప్రయత్నించాయి. 1962 సరిహద్దు యుద్ధం తరువాత, ఈ రెండు దేశాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. 21వ శతాబ్దంలో వాణిజ్య సహకారం పెరిగినప్పటికీ, భద్రతా సమస్యలు కొన్ని సందర్భాల్లో ఈ సంబంధాలను క్షీణింపజేశాయి. 2014లో, నరేంద్ర మోదీ భారత ప్రధాని అయ్యాక, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ భారతదేశాన్ని సందర్శించారు.2015లో, మోదీ చైనాను సందర్శించి, వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 73 రోజులపాటు సాగిన భారత–చైనా సరిహద్దు వివాదం తర్వాత, చర్చల ద్వారా పరిష్కారం కుదిరింది.గల్వాన్ ఘర్షణ జరిగినప్పటికీ, చివరకు అది కూడా సర్దుకుంది. సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గించేందుకు అనేక స్థాయిల్లో చర్చలు కొనసాగుతున్నాయి.వాణిజ్య సంబంధాల విషయానికి వస్తే, 2022 నాటికి భారత్–చైనా వాణిజ్యం 135 బిలియన్ డాలర్లకు కి పెరిగింది.భారతదేశం చైనాకు ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తుంది.చైనా నుంచి ఎలక్ట్రానిక్స్, యంత్రాలు, కెమికల్స్ భారతదేశానికి దిగుమతి అవుతున్నాయి.గ్జియోమి, అప్పో, వివో, హువాయి లాంటి చైనా కంపెనీలు భారత మార్కెట్లో గణనీయమైన వాటాను కలిగి ఉన్నాయి. బౌద్ధ ధర్మం ద్వారా బలపడటం మొదలైన భారతదేశం–చైనా మధ్య ఇంకా సాంస్కృతిక సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని విషయాల్లో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పటికీ, మోది దశాబ్ద పాలనలో మాత్రం భారత్ చైనాతో స్నేహ శైలిలోనే కొనసాగుతున్న సంకేతాలను ప్రపంచానికి పంపిస్తూ ఉంది. భారతదేశం మరియు జపాన్ మధ్య సంబంధాలు గత పదేళ్లుగా ఎంతో బలపడాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో, ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకుని, రాజకీయ, ఆర్థిక, రక్షణ, సాంకేతిక మరియు మానవతా రంగాల్లో సహకారం కొనసాగించాయి. 2014లో మోదీ ప్రధాని అయ్యాక, జపాన్ ప్రధాని షింజో అబే భారత్లోకి వచ్చిన తొలి ప్రముఖ అంతర్జాతీయ నాయకుల్లో ఒకరు. 2015లో మోదీ జపాన్ పర్యటన చేసి అనేక కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 2018లో "స్పెషల్ స్ట్రాటజిక్ అండ్ గ్లోబల్ పార్టనర్ షిప్" స్థాయికి భారత్–జపాన్ సంబంధాలు ఎదిగాయి.2022లో ఫుమియో కిషిడా భారతదేశాన్ని సందర్శించి, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. భారత్–జపాన్ క్వాడ్ సమూహంలో సభ్యులుగా, అమెరికా, ఆస్ట్రేలియాతో కలిసి సముద్ర భద్రతను బలోపేతం చేశారు.2019లో సమావేశాలతో రక్షణ రక్షణ సహకారాన్ని పెంచే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. జపాన్ ప్రభుత్వం 42 బిలియన్ డాలర్ల పెట్టుబడులు 2022 నుండి 2027 వరకు భారత్లో పెట్టాలని ఒప్పందం కుదుర్చుకుంది.బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ (ముంబై నుండి అహ్మదాబాద్) కోసం జపాన్ నుండి భారీ పెట్టుబడులు వచ్చాయి.జపాన్ కంపెనీలు టయోటా, హోండా, సోనీ, సుజుకి వంటి సంస్థలు భారత్లో భారీగా పెట్టుబడులు పెట్టాయి.

జపాన్ డిల్లీ–ముంబై ఇండస్ట్రియల్ కార్నర్ ప్రాజెక్టుకు భారీ మద్దతునిచ్చింది.స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టో భాగంగా జపాన్ రుణ సహాయం అందిస్తోంది. 2020లో "ఎక్విజిషన్ అండ్ క్రాస్ సర్విసింగ్ అగ్రిమెంట్" కుదిరింది, దీని ద్వారా ఇరు దేశాల నౌకాదళాలు పరస్పర సహకారం పొందుతున్నాయి."మలబార్ నావల్ ఎక్సర్సైజ్"లో జపాన్ పాల్గొంటూ, సముద్ర భద్రతలో భారతదేశానికి మద్దతునిస్తోంది. ఫైవ్ జి,ఏ ఐ, రోబోటిక్స్ వంటి రంగాల్లో భారత్–జపాన్ సంయుక్త పరిశోధనలు కొనసాగుతున్నాయి.ఇస్రో తో జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జాక్సా చంద్రయాన్–3 మరియు లూనార్ మిషన్ ల విషయంలో కలిసి పనిచేస్తున్నాయి. జపాన్లో 50,000కి పైగా భారతీయులు నివసిస్తున్నారు,

ముఖ్యంగా ఐటీ రంగంలో. గత 10 ఏళ్లుగా భారతదేశం–జపాన్ సంబంధాలు స్నేహపూర్వకంగా, వ్యూహాత్మకంగా కొనసాగుతున్నాయి. రక్షణ, ఆర్థిక, సాంకేతిక, విద్యా, మానవతా రంగాల్లో పరస్పర సహకారం గణనీయంగా పెరిగింది. భవిష్యత్తులో ఈ దేశాలు మరింత బలమైన సంబంధాలను కొనసాగించే అవకాశముంది. ఇక రష్యా విషయానికి వస్తే భారతదేశం మరియు రష్యా మధ్య సంబంధాలు అనేక దశాబ్దాలుగా బలంగా కొనసాగుతున్నాయి. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత కూడా ఈ స్నేహపూర్వక సంబంధాలు మరింత గాఢమైనాయి. రక్షణ, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, జియోపొలిటికల్ రంగాల్లో భారత్–రష్యా సహకారం కొనసాగింది. 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ను సందర్శించారు.2015లో మోదీ మాస్కో పర్యటన చేసి ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.2018లో ఇండియా–రష్యా స్ట్రాటజిక్ సమ్మిట్ జరిగింది.2021లో మోదీ వ్లాదివోస్టోక్లో ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ లో పాల్గొన్నారు. రక్షణ, శక్తి, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని పెంచేలా స్ట్రాటజిక్ పార్టనర్షిప్ కొనసాగుతోంది.యూక్రెయిన్–రష్యా యుద్ధం సమయంలోనూ భారత్ తటస్థ వైఖరి ఉంచి, ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించింది. వాణిజ్య సంబంధాల విషయానికి వస్తే, 2022 నాటికి భారత్–రష్యా వాణిజ్యం 50 బిలియన్ డాలర్లకు కి పెరిగింది.భారతదేశం రష్యాకు ఫార్మాస్యూటికల్స్, టీ, కాఫీ, వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తుంది.రష్యా నుండి ముడి చమురు, సహజవాయువు, రక్షణ పరికరాలు దిగుమతి అవుతున్నాయి. ఎస్ –400 క్షిపణి వ్యవస్థ ఒప్పందం కుదిరింది.అకుల క్లాస్ అణు సబ్మెరైన్ అద్దెకు తీసుకోవడం ద్వారా సముద్ర రక్షణను బలోపేతం చేసుకుంది. బ్రామోస్ క్షిపణుల సహాయంతో భారత్–రష్యా సంయుక్తంగా అగ్రశ్రేణి ఆయుధాలను అభివృద్ధి చేస్తున్నారు.ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్య విమాన వాహక నౌక రష్యా సహాయంతో భారత నౌకాదళంలో చేరింది. రెండు దేశాల మధ్య మిలిటరీ సంబంధాలు కూడా ఎంతో మెరుగు పడ్డాయి ఈ దశాబ్ద కాలంలో.

భారత విద్యార్థులు పెద్ద ఎత్తున రష్యా వైద్య విద్యా కళాశాలల్లో చదువుతున్నారు.రష్యాలో బాలీవుడ్ మరియు భారతీయ సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి ఆదరణ ఉంది. భారతదేశం–రష్యా మధ్య గత 10 ఏళ్లుగా వ్యూహాత్మక భాగస్వామ్యం బలంగా కొనసాగింది. రక్షణ, ఆర్థిక, శాస్త్రీయ, విద్యా, సాంస్కృతిక రంగాల్లో సంబంధాలు మరింత బలపడటానికి వీలైంది. భవిష్యత్తులో ఈ రెండు దేశాల సంబంధాలు మరింత ప్రగతిశీలంగా కొనసాగే అవకాశం కూడా ఉంది.

అమెరికా,రష్యా, చైనా,జపాన్ లతో మాత్రమే కాదు మోది ఓ పక్క ఇరాన్ ,ఇజ్రాయిల్ లాంటి దేశాలతో కూడా సత్సంబందాలనే కొనసాగిస్తూ ఉన్నారు. ఓ పక్క జై శంకర్, ఇంకో వైపు అజిత్ దోవల్ ల వ్యూహ ప్రణాళికలు మోది ప్రభుత్వాన్ని ఎప్పుడు ప్రపంచ స్థాయి సంబంధాల్లో ఒక సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడానికి సహకరిస్తూనే ఉంది. ఇదే మార్క్ ఇంకొన్నాళ్ళు సాగితే ఇండియా అమెరికాను దాటి సూపర్ పవర్ గా ఎదిగినా ఆశ్చర్యం లేదు!

# ఫ్యూచర్ సిటితో తెలంగాణ చిత్రమే మారిపోతుందా?



- అత్యంత ప్రగతి సాధించిన సిటిలుగా హైదరాబాద్, సికింద్రాబాద్,సైబరాబాద్
- నాలుగో నగరాన్ని అభివృద్ధి చేయడానికి సర్కారు ప్రణాళికలు
- న్యూయార్క్,దుబాయ్ లను తలదన్నేలా ఉంటుందంటున్న ప్రభుత్వం
- ఇప్పటికే 'యంగ్ ఇండియా యునివర్సిటీ' కి భూమి పూజ
- ఫార్మా హబ్, ఎకో టూరిజం హబ్ స్పోర్ట్స్ యునివర్సిటీ ఏర్పాటుకు చాన్స్

తేజస్వి
హైదరాబాద్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అనగానే మనకు హైదరాబాద్ తో పాటు మనకు సికింద్రాబాద్,సైబరాబాద్ కూడా గుర్తుకు వస్తాయి. ఈ మూడు సిటీలు ఇన్నాళ్ళు తెలంగాణలో అత్యంత ప్రగతి సాధించిన సిటిలుగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పుడు నాలుగో సిటీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుంది.ఇప్పుడు తాజాగా మళ్ళి ఈ ఫ్యూచర్ సిటి గురించి వార్తలు రావడంతో మళ్ళి ఇది చర్చనీయాంసంగా మారింది. అసలు ఈ ఫోర్త్ సిటీ –ఫ్యూచర్ సిటి విశేషాలు ఏమిటి? దీని ప్రణాళిక ఎలా ఉండబోతుంది? స్థానికులకు ఇది ఎలా లాభం కలిగిస్తుంది?ఏ మేరకు దీని వల్ల ఉద్యోగ అవకాశాలు రావొచ్చు?దీనిలో ఎన్ని జోన్లు ఉండబోతున్నాయి?దీనికి రవాణా, తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానం ఎలా ఉండబోతుంది? తెలంగాణ ప్రగతి చిత్రంలో దీని పాత్ర ఏమిటి?

తెలంగాణ ప్రభుత్వం నాలుగో నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నగరం కూడా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్లతో సమానంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాల్లో ప్రగతికి దోహదపడుతుంది.ఇందులో భాగంగానే ముచ్చర్ల, యాచారం,కడ్తాల్ మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూమి,అలాగే ఇప్పటికే ఫార్మా సిటి కోసం సేకరించిన పదమూడు వేల ఎకరాల భూమితో పాటు మరికొంత భూమిని కూడా సేకరించి ఇక్కడ ఫ్యూచర్ సిటి నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ప్రణాలికలు రూపొందిస్తూ ఉంది. ఇక్కడ నిర్మించబోయే సిటి న్యూయార్క్,దుబాయ్ లను తలదన్నేలా ఉంటుందని కూడా ప్రభుత్వం వ్యాఖ్యలు చేసింది. ఈ ఫ్యూచర్ సిటీని ఐదు జోన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ హబ్ ,ఎలక్ట్రానిక్స్ హబ్, ఫార్మా హబ్, ఎకో టూరిజం హబ్ ,అలాగే వీటితో పాటు ఒక స్పోర్ట్స్ యునివర్సిటీ లేదా స్పోర్ట్స్ హబ్ ను కూడా ప్రభుత్వం తీసుకురాబోతుంది.

దీన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చే క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా యునివర్సిటీ' కి భూమి పూజ కూడా చేసారు. దానికి సంబంధించిన పనులు కూడా ప్రారంభమవుతున్నాయి. మిగిలిన హబ్ లను కూడా త్వరలోనే రూపొందిస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది. గతంలో ఫార్మా హబ్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వం ముచ్చర్లలో 13 వేల ఎకరాల వరకు రైతుల నుండి సేకరించింది. కాని ఇక్కడి రైతులు మాత్రం ఈ ఫార్మా హబ్ ను వ్యతిరేకిస్తున్నారు. ఈ ఫార్మా కంపెనీల వల్ల నివాస యోగ్యానికి ఇబ్బందులు ఏర్పడటంతో పాటు,భూములు సారం కోల్పోవడం ,వ్యవసాయ భూములు పూర్తిగా పాడైపోవడం జరుగుతుందన్న కారణం వల్లే స్థానిక వ్యతిరేకత ఇక్కడ ఉంది. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ఇక్కడ ప్రొడక్షన్ కంపెనీలు కాకుండా కేవలం పరిశోధనకు పరిమితమయ్యే ఆర్ అండ్ డి కంపెనీలు మాత్రమే స్థాపిస్తామని భరోసా ఇచ్చింది. రాష్ట్రంలో మిగిలిన చోట్ల ఇంకా ఫార్మా హబ్ లు ఏర్పాటు చేసే యోచన ఉండటం వల్ల వాటిల్లో ఈ ప్రొడక్షన్ కంపెనీలు ఏర్పాటు చేస్తామని,కనుక స్థానికులు భయపడాల్సిన అవసరం లేదని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక ఎలక్ట్రానిక్ జోన్ విషయానికి వస్తే దాని కోసం మూడు నుండి నాలుగు ఎకరాల భూమి సేకరిస్తామని,దీని గురించి జపాన్ ,తైవాన్ మరియు ఇతర అంతర్జాతీయ కంపెనీలతో రేవంత్ రెడ్డి చర్చలు కూడా జరిపారు. అలాగే మిగిలిన హబ్ ల దిశగా కూడా ప్రభుత్వం కసరత్తులు చేస్తూ ఉంది.

ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఫాక్స్కాన్ సంస్థ ఆపిల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్ను ఏర్పాటు చేస్తోంది. అలాగే శంషాబాద్ మండలంలో ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ, టెక్స్టైల్స్ పరిశ్రమలు ఇప్పటికే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లో ఐటీ, పరిశ్రమల హబ్లతో పాటు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్, గేమింగ్ జోన్స్, రెస్టారెంట్లను ప్రారంభిస్తే రానున్న నాలుగైదేళ్లలో అక్కడ కూడా అభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు భావిస్తున్నారు.


హైదరాబాద్, మహబూబ్నగర్ జిల్లాల నుంచి ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)కి వేగంగా, సాఫీగా చేరుకునేందుకు ఔటర్ రింగు రోడ్డు తరహాలో 330 అడుగుల రోడ్డు నిర్మించాలని రేవంత్ సర్కార్ ప్రతిపాదించింది. హైదరాబాద్ శివారు కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా రీజినల్ రింగు రోడ్డు వరకూ 40 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. అందుకు దాదాపు 1000 ఎకరాల ప్రైవేటు భూములను అధికారులు సేకరించనున్నారు. తొలిదశలో 458 ఎకరాలు సేకరణకు ప్రాథమిక నోటిఫికేషన్ గతంలోనే జారి చేసారు. టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, రహదారులు, భవనాలశాఖ అధికారులు ప్రస్తుతం పనులు పర్యవేక్షిస్తున్నారు. భూసేకరణకు నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. లగచర్ల భూసేకరణపై రైతుల వ్యతిరేకత.. అనంతరం జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రైవేటు వ్యక్తులు, రైతుల నుంచి భూములు సేకరిస్తున్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్, 2013 ప్రకారం రైతులకు పరిహారం ఇస్తున్నారు. కాగా, ఈ రహదారి అందుబాటులోకి వస్తే.. సమీప గ్రామాల్లోని భూములకు రెక్కలు రానున్నాయి. ఈ ఫ్యూచర్ సిటితో రెండు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ఒక అంచనా. ఇంకో పక్క ఇక్కడ భూముల రెట్లు కూడా విపరీతంగా పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. మొత్తం మీద ఈ ఫ్యూచర్ సిటీ తో తెలంగాణలోఉపాధి అవకాశాలు తప్పక పెరుగుతాయి.అలాగే సాంకేతిక పరంగా, ప్రగతి పరంగా తెలంగాణ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పోటి పడటానికి ఇది ఒక దిక్సూచిగా కూడా మారే అవకాశం ఉంది.

# తెలుగు రాష్ట్రాల నడుమ ఎడతెగని నీటి పంచాయతీ

విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181

- పోతిరెడ్డిపాడు, సంగమేశ్వరం పేరిట నీటిని ఎక్కువ నీరు తీసుకెళ్తున్నారని తెలంగాణ ఆరోపణ
- తాజాగా బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ ప్రభుత్వం అభ్యంతరం
- వృధా కాకుండా నీటిని ఓడిసి పట్టుకుంటున్నామన్న ఏపీ ప్రభుత్వం
- నీటి పంచాయతీపై ఎటు తేల్చని కేంద్ర సర్కార్
- నీటి కోసమే ప్రత్యేక తెలంగాణ అంటున్న తెలంగాణ వాదులు
- రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్ల తర్వాత నీటి పంచాయతీ
- ఎడ మొహం పెడ మొహంగా ఏపీ తెలంగాణ ప్రభుత్వ అధినేతలు

నీళ్లు నిధులు నియామకాలతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం మరోసారి నీటివాటై పొరుగు రాష్ట్రంతో కయ్యానికి తెలంగాణ రాష్ట్రం కాలు దువ్వుతోంది. తెలుగు రాష్ట్రాలకు ఆధారమే గోదావరి. కృష్ణా నదిపై పైరాష్ట్రాల వాళ్లు బోలెడు ప్రాజెక్టులు కట్టుకున్నారు. పైన ప్రాజెక్టులు నిండిన తరువాతే తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నీళ్లొస్తాయి. అందుకే, వర్షాకాలంలో గోదావరి వరద పోటెత్తి ప్రాజెక్టులు నిండుతాయి గానీ కృష్ణమ్మ పొంగడం చాలా తక్కువ. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా తక్కువే అనిపిస్తుంది ఆ వరద చూస్తే, ఏడాదికి కనీసం 3వేల నుంచి 4వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అవుతున్నాయి. 3వేల టీఎంసీల నీళ్లు సంద్రంలో కలపడం కంటే.. అందులో 10 శాతం వాడినా కరువు పోతుంది. ఆ ప్రయత్నమే బనకచర్ల. తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన గోదావరి నీళ్లు 1,486 టీఎంసీలు. అంతకు మించి వాడుకునే హక్కులు ఎవరికీ లేవు. కాని, సముద్రంలో కలిసే నీళ్లు అంటూ 200 టీఎంసీలు తీసుకెళ్తోంది ఏపీ. రేప్పొద్దున గోదావరిలో నీళ్లు తగ్గినా కృష్ణాలో నీటిని ఈ లిఫ్టుల ద్వారా తరలిస్తారనేది తెలంగాణ భయం. ఏపీలో బనకచర్ల నిర్మిస్తామని చెప్పగానే తెలంగాణ అభ్యంతరం చెబుతోంది గానీ.. నిజానికి ఇది కొత్త ప్రాజెక్ట్ కాదు. వైఎస్ జగన్ ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెబుతున్నారు. 2022లో ప్రాజెక్టు ప్రతిపాదనలను సీడబ్ల్యూసీకి పంపామని క్లెయిమ్ చేసుకుంటోంది వైసీపీ. బనకచర్లతో.. పల్నాడు, రాయలసీమ, వెలిగొండ, ప్రకాశం జిల్లాల సాగునీటి కష్టాలు తీరతాయని చెబుతోంది. బనకచర్ల ఒక గేమ్ ఛేంజర్ ప్రాజెక్ట్ అందులో నో డౌట్. గోదావరి నీటిని గనక సరిగ్గా ఉపయోగించుకుంటే సీమ ఎడారిలోనూ పంటలు పండిచొచ్చు. అందుకే.. తెలంగాణలో గానీ, ఏపీలో గానీ ప్రధాన ప్రాజెక్టులన్నీ గోదావరి మీదే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ బ్యారేజ్, అన్నారం బ్యారేజ్, సుందిళ్ల బ్యారేజ్ కట్టారు. ఏపీలో పోలవరం కడుతున్నారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలంగాణలోని బాసర, మంథని, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం మీదుగా ఆంధ్రప్రదేశ్లోకి వెళ్తుంది. ఒక్కసారి భద్రాచలం దాటిన తరువాత ఇక ఆ నీరంతా పట్టిసీమ, రాజమండ్రి, అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. అటు తెలంగాణలో శ్రీరాంసాగర్, శ్రీపాదసాగర్, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. కాని, ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం మాత్రమే ప్రధాన ప్రాజెక్ట్. ప్రస్తుతం పోలవరం నిర్మిస్తున్నారు. ఎవరెన్ని ప్రాజెక్టులు కట్టినా.. ప్రతి ఏడాది కనీసం 3వేల టీఎంసీల గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. అందులో 10 శాతం.. అంటే 300 టీఎంసీలు చాలు అంటోంది ఆంధ్రప్రదేశ్. పైగా ఇది నదుల అనుసంధాన ప్రాజెక్ట్ కూడా. బనకచర్ల ప్రాజెక్ట్ అనేది గోదావరి–కృష్ణా నదులను కలుపుతుంది. అంతేకాదు.. బనకచర్ల నీళ్లు పెన్నా నదిలోకి కలుస్తాయి. దీంతో దక్షిణ భారతదేశంలో నదుల అనుసంధానానికి అతిపెద్ద పునాది పడినట్టే..! ఇప్పటి వరకు పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి నీళ్లను కృష్ణాలో



కలుపుతున్నారు. గోదావరికి వరద వచ్చే సమయంలో ఒక్కోసారి కృష్ణమ్మ ఖాళీ అవుతుంది. ఆ సమయంలో పట్టిసీమ నీటిని లిఫ్ట్ చేసి కృష్ణా పరివాహకంలోని పంటలకు సాగునీరు ఇస్తున్నారు. పోలవరం పూర్తయితే.. ఇక పట్టిసీమ అవసరం లేకుండానే గోదావరి నీటిని కృష్ణాలోకి మళ్లించొచ్చు. షార్ట్గా చెప్పాలంటే.. అదే బనకచర్ల ప్రాజెక్ట్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా గోదావరి నీటిని వైకుంఠపురం బ్యారేజ్లోకి పంపుతారు. ఈ వైకుంఠపురం బ్యారేజ్ ప్రకాశం బ్యారేజ్కి ఎగువన ఉంటుంది. అయితే.. పోలవరం నుంచి వైకుంఠపురానికి నీళ్లు తేవడానికి ప్రస్తుతం 17వేల 500 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న కెనాల్ ఉంది. కాని, ఇది సరిపోదు. అందుకే, దీన్ని 38వేల క్యూసెక్కులకు పెంచుతున్నారు. దీంతో పాటు తాడిపూడి ఎత్తిపోతల సామర్థ్యాన్ని కూడా పెంచుతారు. ప్రస్తుతం తాడిపూడి ఎత్తిపోతల కెపాసిటీ 1,400 క్యూసెక్కులు. దీన్ని 10వేల క్యూసెక్కులకు పెంచుతారు. దీనికోసం.. కొత్తగా 25వేల క్యూసెక్కుల కెపాసిటీతో పోలవరం కుడి కాలువకు సమాంతరంగా వరద కాలువ తవ్వుతారు. అటు పోలవరం కుడి కాలువ, దానికి సమాంతరంగా తవ్వుతున్న మరో కొత్త కాలువ ద్వారా వైకుంఠపురం బ్యారేజ్కి నీళ్లు తీసుకెళ్తారు. అంటే.. గోదావరి ఎర్రనీరు.. కృష్ణాలోని నల్లనీళ్లకు సంగమం జరుగుతుంది. ఈ వైకుంఠపురం బ్యారేజ్ అనేది ఎగువన పులిచింతల, దిగువన ప్రకాశం బ్యారేజీకి మధ్యన ఉంటుంది. వైకుంఠపురంలో నీళ్లని నిల్వ చేయడానికంటే ముందు మరో పని ఇక్కడే జరుగుతుంది. నాగార్జున సాగర్ కుడి కాలువ ఆర్లెడీ ఉంది. ఈ కుడి కాలువ ప్రవహిస్తున్న దారిలో సరిగ్గా 80వ కిలో మీటర్ దగ్గర ఆ కెనాల్ కెపాసిటీని పెంచుతారు. 96.5 కిలోమీటర్ల వరకు.. అంటే 16.5 కిలోమీటర్ల పొడవున.. నాగార్జున సాగర్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచుతారు.


నిజం చెప్పాలంటే.. అదే ఒక పెద్ద రిజర్వాయర్లా కనిపిస్తుంది. అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్కు నీటిని తరలిస్తారు. బొల్లాపల్లిలో ఏకంగా 150 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా రిజర్వాయర్ కట్టబోతున్నారు. బొల్లాపల్లిలో నీటిని స్టోర్ చేసి ఆ నీటిని బనకచర్ల రెగ్యులేటర్కు పంపిస్తారు. అయితే.. బొల్లాపల్లి, బనకచర్ల మధ్య నల్లమల అడవులు ఉన్నాయి. కొండ ప్రాంతం. అందుకే, ఏకంగా 23 కిలోమీటర్ల పొడవున సొరంగం తవ్వాల్సి ఉంటుంది. పోలవరం ప్రాజెక్ట్ రైట్ బ్యాంక్ కెనాల్ ద్వారా వైకుంఠపురానికి, అక్కడి నుంచి లిఫ్ట్ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్కు, అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తరలిస్తారు. ఇందుకోసం ఏకంగా 80వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. ఆల్మోస్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్ సైజ్ ఇది. ఈ నీళ్లన్నీ ఎప్పుడు తరలిస్తారంటే.. కేవలం వర్షాకాలం ఉన్నప్పుడే. ఒక రకంగా ఇవి వృథా జలాలే. సముద్రంలో కలిసే నీటిలో ఓ 10 శాతాన్ని ఉపయోగించుకుంటున్నారు. బనకచర్ల ద్వారా కరువు ప్రాంతాలైన పల్నాడు, రాయలసీమ, వెలుగొండ, ప్రకాశం జిల్లాలకు నీరు అందుతాయి. కృష్ణా నదిలో తగినంత నీరు లేకపోయినా ఆ ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయి. అందుకే, దీన్ని గేమ్ఛేంజర్ ప్రాజెక్ట్ అంటున్నారు సీఎం చంద్రబాబు.

నది ప్రవహిస్తున్న రాష్ట్రాల్లో చిట్టచివరి రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక హక్కులు ఉంటాయి. సముద్రంలో కలిసిపోయే నీటిని చివరి రాష్ట్రం వాడుకోవచ్చు. ఈ ప్రత్యేక వెసులుబాటు ఎందుకంటే.. గోదావరి నదిపై మహారాష్ట్ర బోలెడు ప్రాజెక్టులు కట్టింది. ఇటు తెలంగాణలోనూ చాలా ప్రాజెక్టులు ఉన్నాయి. ఆ ప్రాజెక్టులన్నీ నిండిన తరువాతనే ఆంధ్రప్రదేశ్కు నీళ్లు వస్తాయి. అందుకే, ఆ ప్రత్యేక హక్కులు. చంద్రబాబు వాదన కూడా ఇదే. సముద్రంలోకి పంపే బదులు ఆ నీటిని వాడుకునే ప్రయత్నం చేస్తున్నాం.. అందులో తప్పేంటి అంటున్నారు. కాని, తెలంగాణ ఊరుకోవడం లేదు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్లోగన్ నుంచి. ఇప్పుడు నీళ్ల విషయంలో అన్యాయం జరుగుతోందంటే తెలంగాణ ఊరుకోకపోవచ్చు. మరి ఈ నీళ్ల జగడాన్ని ఎలా తీర్చుకుంటారో చూడాలి. ఎన్డీయేలో భాగస్వామి కాబట్టి చంద్రబాబు మాట నెగ్గుతుందా..? బీజేపీకి తెలంగాణలో అధికారం ముఖ్యం కాబట్టి చంద్రబాబును ఆపుతారా అనేది చూడాలి. తెలంగాణలో సగం పార్లమెంట్ సభ్యులను తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ ఇటీవల మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం తామేనని బల్ల గుద్ది చెబుతున్న బిజెపి నేతలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నీతివాటపై కేంద్ర ప్రభుత్వం నుండి ఏమి తెలుస్తారో ఎదురుచూడాల్సిందే.

# చట్ట సభల్లో రిజర్వేషన్స్ తోనే మహిళలకు రాజ్యాధికారం

ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వం పై ఆధారపడి ఉంటుంది.మానవ వనరుల్లో సగ భాగమైన మహిళలకు ప్రాధాన్య మిస్తున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి. స్త్రీ 'పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా' సామాజికంగా 'సాంస్కృతికంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు.

ప్రపంచ ఆర్థిక ఫోరం '2022 నివేదిక ప్రకారం ప్రపంచం లోని లింగ సమానత్వ సూచీలో భారత దేశం 146 దేశాల్లో 135 వ స్థానంలో నిలిచింది. స్త్రీ 'పురుష సమానత్వం కోసం నాలుగు ప్రధాన అంశాలు తీసుకొని అంచనా వేశారు 1) ఆర్థిక బాగస్వామ్యంలో143 వ స్థానం 2)రాజకీయ సాధికారిత అధికారం లో 48వ స్థానం 3)విద్యాభ్యాసంలో 107 వ స్థానం నిలిచిన భారత దేశం 4)వైద్య రంగములో అట్టడుగు 146వ స్థానంలో వుంది. సమానత్వ సూచిలో 135. వస్థానంలో ఉన్న మనదేశం కంటే కేవలం 11 దేశాలు మాత్రమే మన కంటె వెనుక బడి ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్' 'నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ' పురుష సమానత్వంలో మనకంటే ముందు ఉన్నాయి.మన దేశంలో లోసభలో 543 పార్లమెంట్ సభ్యులు ఉంటే మహిళా సభ్యులు లోకసభలో .81 మంది రాజ్యసభలో 29మంది మహిళా'ఎం'పిలు వున్నారు .మొత్తం మహిళా సభ్యులు14.9 శాతం మాత్రమే వున్నారు. మొదటి లోకసభలో మహిళా ఎం' పి ల సంఖ్య22 కాగా ప్రస్తుత లోకసభలో మహిళా ఎం'పి లసంఖ్య 81మాత్రమే వుంది.లిమాటలకే పరిమితమైన మహిళా సాధికారితలి అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారితను మాటలకే పరిమితం చేశాయి . శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలతో మహిళా ప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు. శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగా వుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా ఎం 'పి ల వాటా 15 శాతం లోపే వుంది .ప్రస్తుత లోకసభలో 81 మంది రాజ్య సభలో 29 మంది మహిళా ఎంపిలున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు సంఖ్య 8 శాతం లోపే వుంది. తెలంగాణ ఏర్పడిన తొలి కేబినెట్లో ఒక్క మహిళా మంత్రి లేరు. ప్రస్తుత ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు.ఇటీవల గుజరాత్' హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఇదే కథ పునరావృతమైంది .లిమహిళా రిజర్వేషన్స్ బిల్లులి మరో సారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది .తాజా పరిణామాలు చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహిళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీసాయి.న్యాయ శాఖ మంత్రి లోకసభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుట చేశాయి .లిఆకాశంలో సగంలి లిఅవకాశాల్లో సగం అనే నినాదం నినాదంగా నే మిగిలిపోయింది లి? స్త్రీలు పురుషులతో సమానంగా అభివృధి చెందడం లేదు.అన్ని రంగాలలో



స్త్రీ పురుష వివక్ష రాజ్యమేలుతుంది. జనాభాలో సగ బాగం వున్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీల నేతలు మీన మేశాలు లెక్కిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒక సారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కధన్నభావన మహిళా బిల్లు ఆమోదం గాకుండా అడ్డు పడుతుంది.1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు .అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010 లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోకసభ కాల పరిమితి తీరిపోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు.ఇటీవల కాలములో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ' పురుషుల కు సమన్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేయడం గమనార్హం.లిరాజకీయ పార్టీలు మహిళలకు టికెట్ల కేటాయింపులో ధంద్వ వైఖరిలి మహిళా సాధికారిత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య 'బాలికలకు ఉచితంగా సైకిల్లు ఇవ్వడం కంప్యూటర్' లాప్టాప్ లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీ పడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనత ను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం .

లి రాజ్యాధి కారంలో మహిళలకు సమాన వాటా పొందక రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమైన ప్రజాస్వామిక న్యాయం మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి అందని ద్రాక్ష అయ్యింది. లిమహిళలు ఓటుబ్యాంకులి అధికార పార్టీ' ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మహిళలను' బి'సి లను "వోటు బ్యాంకుగా 'వాడుకుంటున్నారు. పార్టీలు టికెట్ల కేటాయింపులో అదికార పంపిణీలో మగవాళ్ళకె పెద్దపీట వేస్తున్నాయి.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం" రాలైనప్పటికి అమృతోత్సవాలు జరుపుతున్నప్పటికి దేశ జనాభాలో సగబాగమున్న మహిళలకు శాసన నిర్మాణంలో అతి తక్కువ స్థానం ఇవ్వడం. సమంజసం కాదు తక్కువ సంఖ్యలో వున్న వారు అధికారాన్ని చెలాయిస్తూ.అధిక సంఖ్యాకులైన మహిళలు మరియు వెనుకబడిన వర్గాల వారు రాజ్యాధకారానికి దూరంగా ఉండడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని సామాజిక 'పాలన 'రాజనీతి వేత్తలు :న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2022 లెక్కల ప్రకారం.అమెరికా' ఐరోపా 'సహారా ఎడారికి 'దక్షిణాన వుండే సబ్ సహారా 'ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలుఎం 'పి లు గా వున్నారు.నేపాల్ లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది.మాన దేశం లో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎం 'పిలు వున్నారు..ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు.2016జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించుకున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ రంగములో మహిళలను ప్రోత్సహించాలి. అందుకు అనువైన పాలన సామాజిక వాతావరణాన్ని కల్పించాలి.ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి.మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ఎన్నికల వ్యయం తక్కువ వుంటుంది. సమాజములో సగ బాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వార మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది.ప్రాతినిధ్య ప్రజాస్వామ్యా లక్ష్యం నెరవేరుతుంది.

నేదునూరి కనకయ్య
9440245771

# బిజినెస్

## హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్

బెంగళూరు 5: టొయోటా కిర్లోస్కర్ మోటార్ భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతల ను లోతుగా అర్థం చేసుకోవడం లో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు




## గోల్డ్ మెడల్ సాధించిన వారీ ఎనర్జీస్ ఎకో వాడిస్

ముంబై : దేశపు అతిపెద్ద సోలార్ పివి మాడ్యూల్ తయారీదారు మరియు క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్లో గ్లోబల్ లీడర్ అయినవారీ ఎనర్జీస్, ప్రతిష్టాత్మకమైన ఎకో వాడిస్ గోల్డ్ మెడల్ను సాధించింది, ఈ ఘనతను అందుకున్న ఏకైక భారతీయ సోలార్ పివి తయారీదారుగా అవతరించింది. 97వ పర్సంటైల్ ర్యాంకింగ్తో, వారీ ఎనర్జీస్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తమ పర్యావరణ, సామాజిక మరియు నైతిక వ్యాపార పద్ధతుల కోసం అంచనా వేసిన టాప్ 5% కంపెనీలలో చేరింది- బాధ్యతగల కార్పొరేట్ పౌరసత్వం మరియు స్థిరమైన విలువ సృష్టికి కంపెనీ నిబద్ధతకు ఇది ప్రతిధ్వని సాక్ష్యం. డా. అమిత్ పైఠాంకర్, హోల్ టైమ్ డైరెక్టర్ & సీఈఓ, వారీ ఎనర్జీస్ లిమిటెడ్. "సుస్థిర భవిష్యత్తు ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి, అని అన్నరు.

## 2,306 కోట్ల విలువైన కొత్త ఆర్డర్‌లను అందుకున్న కల్పతరు

ముంబై : కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, దాని అంతర్జాతీయ అనుబంధ సంస్థలతో కలిసి 2,306 కోట్ల విలువైన కొత్త ఆర్డర్లు/అవార్డుల నోటిఫికేషన్ను పొందాయి. కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండి & సిఈఓ మనీష్ మోహ్నోత్ మాట్లాడుతూ, "మా టి.డి మరియు బి-ఎఫ్ వ్యాపారంలో గణనీయమైన ఆర్డర్ విజయాలతో మేము సంతోషంగా ఉన్నాము. T&D వ్యాపారంలో ఆర్డర్ ఇన్ ఫ్లోలు మా T&D ఆర్డర్ బుక్ను బలోపేతం చేశాయి మరియు కీలకమైన విదేశీ మార్కెట్లలో మా ఉనికిని మెరుగు పరిచాయి. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, పునరుత్పాదక శక్తి యొక్క వేగవంతమైన విస్తరణ మరియు గ్రిడ్ మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా బలమైన టెండరింగ్ కార్యకలాపాలతో T&D వ్యాపారం బలంగా కొనసాగుతోంది. అదనంగా, B&F వ్యాపారంలో ఆర్డర్ మా మార్కెట్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడా నికి మాకు సహాయపడింది. ఈ కొత్త ఆర్డర్లతో, FY25లో ఇప్పటివరకు మా ఆర్డర్ల వినియోగం దాదాపు 22,500 కోట్లకు చేరుకుంది, రాబోయే త్రైమాసికాల్లో వృద్ధికి మంచి దృశ్యమానతను మాకు అందిస్తుంది.

## న్యూ ఢిల్లీలో నెస్ప్రెస్సో తొలి బోటిక్ ప్రారంభం




న్యూ ఢిల్లీ : ప్రీమియం పోర్షన్ కాఫీలో అగ్రగామిగా ఉన్న నెస్ప్రెస్సో, న్యూ ఢిల్లీలోని సాకేత్లోని గ్రౌండ్ ఫ్లోర్లోని సెలెక్ట్ సిటీవాక్ మాల్లో తన మొదటి బోటిక్ను గ్రాండ్ ఓపెనింగ్ను ప్రకటించినందుకు థ్రిల్గా ఉంది .ఈ ప్రయోగం 2024 చివరలో భారతదేశంలోకి ప్రవేశించిన తరువాత నెస్ప్రెస్సో యొక్క ప్రపంచ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నెస్ప్రెస్సో సీఈఓ ఫిలిప్ నవ్రాటిల్ మాట్లాడుతూ: "ఢిల్లీలో నెస్ప్రెస్సో బొటిక్ ప్రారంభించడం భారతదేశంలో పెరుగుతున్న కాఫీ సంస్కృతికి మా నిబద్ధతకు నిదర్శనం. ఈ ముఖ్యమైన మైలురాయిని నేను చాలా గర్విస్తున్నాను, ఇది నెస్ప్రెస్సో యొక్క మరపురాని రుచిని భారతీయ కాఫీ ప్రియులకు అందించడంలో మాకు సహాయపడుతుంది కాఫీ ప్రేమికులు సరిపోలని సెన్సరీలో మునిగిపోతారు. ప్రయాణం, ఇక్కడ వారు మా విభిన్న శ్రేణి అసాధారణమైన మిశ్రమాలు మరియు వినూత్న యంత్రాలను అన్వేషించగలరన్నారు.

## హైదరాబాద్‌లో ఓక్‌ట్రీ కొత్త కార్యాలయం



హైదరాబాద్ : ప్రత్యామ్నాయ పెట్టుబడులలో ప్రత్యేకత కలిగిన ప్రపంచ పెట్టుబడి నిర్వాహకులలో అగ్రగామి అయిన ఓక్‌ట్రీ క్యాపిటల్ మేనేజ్ మెంట్, ఎల్పి. ("ఓక్‌ట్రీ"), భారతదేశంలోని హైదరాబాద్లోని హైటెక్ సిటీలో తన కొత్త కార్యాలయానికి తలుపులు తెరిచింది. భారతదేశంలో తన కార్యకలాపాలను విస్తరించాలనే ఓక్‌ట్రీ నిర్ణయం ఈ ప్రాంతం పట్ల దాని నిబద్ధతను మరియు అసాధార ణమైన స్థానిక ప్రతిభను గుర్తిం చడాన్ని నొక్కి చెబుతుంది. ఈ చర్య సంస్థ హైదరాబాద్‌లోని ఓక్‌ట్రీ ఉద్యోగులను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి మరియు అభివృద్ధి చేయ డానికి మరియు ప్రపంచవ్యాప్తంగా అంతర్గత మరియు బాహ్య వాటాదారులకు అధిక నాణ్యత గల సేవలను అందించడానికి వీలు కల్పిస్తుంది. "ఉత్కంఠభరితమైన వ్యాపార వాతావరణం, ఆవిష్కరణ మరియు నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి ప్రసిద్ధి చెందిన హైదరాబాద్లో మా ఉనికిని స్థాపించడం పట్ల మేము సంతోషిస్తున్నాము" అని ఓక్‌ట్రీ సహ-చైర్మన్ హొవార్డ్ మార్క్స్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవంలో అన్నారు. "ఓక్‌ట్రీ హైదరాబాద్ కార్యాచరణ శ్రేష్ఠత పట్ల మా దృఢమైన అంకితభావాన్ని మరియు భారతదేశం అందించే అపారమైన అవకాశాలపై మా నమ్మకాన్ని సూచిస్తుంది." అని అన్నారు.

## నేడు విశాఖలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్




మార్చి 8న వైజాగ్లోని రాడిసన్ బ్లూ రిసార్ట్లో ఫ్యాషన్ పేరేడ్‌తో పాటె సంగీత విభవరి జరగనుంది. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ దాని ఐకానిక్ జర్నీని ప్రారంభించింది, ఫ్యాషన్, టెక్నాలజీ మరియు వినోదం యొక్క బోల్డ్ ఫ్యూజన్తో వైజాగ్కు 'ది వన్ అండ్ ఓన్లీ' ప్రపంచాన్ని తీసుకువస్తోంది. ఈవెంట్ పార్టీకి మించినది-ఇది అత్యాధునిక ఫ్యాషన్ హై-టెక్ స్టంట్స్ మరియు అవాంట్-గార్డ్ కోచర్లను కలిసే భవిష్యత్ దృశ్యం, అన్నీ అద్భుతమైన టెక్నో బ్యాక్డ్రాప్కు వ్యతిరేకంగా సెట్ చేయబడ్డాయి. ఆవిష్కరణ మరియు సృజనాత్మకత యొక్క ఈ లీనమయ్యే వేడుక శైలి యొక్క సరిహద్దులను నెట్టివేస్తుంది మరియు ప్రేక్షకుల అనుభవాన్ని పునర్నిర్వచిస్తుంది, ఫ్యాషన్, సంస్కృతి మరియు స్వీయ-వ్యక్తీకరణలో కొత్త బెంచ్మార్కును సెట్ చేస్తుంది. అవాంట్-గార్డ్ డిజైనర్ అక్షత్ బన్సాల్, షోస్టాపర్ తమన్నా భాటియా మరియు రిత్విజ్ యొక్క అద్భుతమైన ప్రదర్శనతో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ సాయంత్రం 6 గంటలనుండి జరగనుంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ & ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా




ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకులలో మొట్ట మొదటిగా, బ్యాంక్ ఆఫ్ బరోడా గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ & ఎన్‌ఆర్ ఓ సేవింగ్స్ ఖాతాను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది మహిళా ఎన్నారైలు వారి ప్రపంచ ఆకాంక్షలు మరియు ప్రత్యేకమైన బ్యాంకింగ్ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. అదనంగా, బ్యాంక్ తన ప్రధాన ఎన్నారై| ఆఫర్లలో ఒకటైన బాబ్ ప్రీమియంఎన్‌ఆర్‌ఈ & ఎన్‌ఆర్‌ఓO సేవింగ్స్ ఖాతాను పునరుద్ధరించింది, ఇది కస్టమర్లకు మరింత ప్రతిఫలదాయకమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి దాని లక్షణాలు మరియు ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. బాబ్ గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ & ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా ఆటో స్వీప్ సౌకర్యం వంటి ప్రత్యేక ప్రయోజనాలతో వస్తుంది, కస్టమర్లు అధిక వడ్డీని సంపాదించడానికి వీలు కల్పిస్తుంది, గృహ రుణాలు మరియు ఆటో రుణాలపై రాయితీ వడ్డీ రేట్లు మరియు తగ్గిన ప్రాసెసింగ్ ఛార్జీలతో పాటుబీ లాకర్ అద్దెపై 100% రాయితీబీ విమానాశ్రయాలలో ఉచిత దేశీయ మరియు అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్తో అనుకూలీకరించిన డెబిట్ కార్డ్‌బీ మరియు ఉచిత వ్యక్తిగత మరియు విమాన ప్రమాద బీమా కవరేజ్, పొదుపు ఖాతాలలో NRIలకు బీమా కవరేజ్ ప్రయోజనాలను విస్తరించిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంకుగా అవతరించింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి బీనా వహీద్ మాట్లాడుతూ, "భారతదేశ అంతర్జాతీయ బ్యాంకుగా, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రపంచవ్యాప్తంగా బలమైన ఉనికిని కలిగి ఉంది మరియు దాని ఎన్నారై కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను అర్థం చేసుకుంటుంది. బాబ్ గ్లోబల్ ఉమెన్ ఎన్‌ఆర్‌ఈ & ఎన్‌ఆర్‌ఓ సేవింగ్స్ ఖాతా నేటి ప్రపంచవ్యాప్త భారతీయ మహిళల మారుతున్న గతిశీలతను గుర్తిస్తుంది మరియు ప్రీమియం బ్యాంకింగ్ అధికారాలను మరియు వారి నిర్దిష్ట అవసరాలను తీర్చే ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ లక్షణాలను అందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి రూపొందించబడింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలు తమ ప్రపంచ ప్రయాణాన్ని చార్ట్ చేస్తున్నప్పుడు బ్యాంక్ ఆఫ్ బరోడా విశ్వసనీయ బ్యాంకింగ్ భాగస్వామిగా సిద్ధంగా ఉంది." అని అన్నారు.

## బంధన్ డెట్ ఇండెక్స్ ఫండ్ను ప్రారంభించిన బంధన్ మ్యూచువల్ ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ క్రిసిల్-ఐబిఎక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 3-6 నెలల డెట్ ఇండెక్స్ ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది పెట్టుబడిదారులకు నిర్మాణాత్మక స్వల్పకాలిక స్థిర-ఆదాయ పెట్టుబడి అవకాశాన్ని అందించడానికి రూపొందించబడిన ఓపెన్-ఎండ్ స్థిరమైన మెచ్యూరిటీ ఇండెక్స్ ఫండ్. ఈ ఫండ్ ప్రముఖ బ్యాంకులు, NBFCలు మరియు ఆర్థిక సంస్థలచే జారీ చేయబడిన AAA-రేటెడ్ సర్టిఫికేట్ ఆఫ్ డిపాజిట్ కమర్షియల్ పేపర్లు మరియు కార్పొరేట్ బాండ్లతో కూడిన పోర్ట్ఫోలియోకు బహిర్గతం చేస్తుంది. 6 నెలల నుండి 3 నెలల వరకు క్రమబద్ధమైన రోల్-డౌన్ వ్యూహంతో, లిక్విడిటీని కొనసాగించడం మరియు వడ్డీ రేటు ప్రమాదాన్ని తగ్గించడం ద్వారా స్వల్పకాలిక దిగుబడి ప్రయోజనాలను పొందడం ఫండ్ లక్ష్యం. కొత్త ఫండ్ ఆఫర్ గురువారం, మార్చి 06న ప్రారంభమవుతుంది మరియు మార్చి 11, మంగళవారంతో ముగుస్తుంది.

ప్రారంభం గురించి వ్యాఖ్యానిస్తూ, బంధ న్ సిఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ, "స్థిర-ఆదాయ పెట్టుబడులు, ముఖ్యంగా స్వల్పకాలిక రుణాలు, మూలధనాన్ని కాపాడుతూ మార్కెట్ హెచ్చుతగ్గులను నావిగేట్ చేయడానికి నిర్మాణాత్మక విధానాన్ని అందిస్తాయి. ఆర్థిక సేవల రంగం-బ్యాంకులు, ఎన్బిఎఫ్సిలు మరియు ఆర్థిక సంస్థలతో కూడినది-బలమైన మూలధన బఫర్లు, తక్కువ ఎన్పిఎలు మరియు స్థిరమైన క్రెడిట్ వృద్ధి మద్దతుతో స్థితిస్థాపకంగా ఉంది. ఆకర్షణీయమైన దిగుబడితో అధిక-నాణ్యత, AAA- రేటెడ్ రుణ సాధనాలను యాక్సెస్ చేయడానికి ఇది ఒక బలవంతపు అవకాశాన్ని సృష్టిస్తుంది. బంధన్ CRISIL-IBX ఫైనాన్షియల్ సర్వీసెస్ 3-6 నెలల డెట్ ఇండెక్స్ ఫండ్ ఈ ప్రయోజనాలను క్రమపద్ధతిలో సంగ్రహిస్తుంది, ఇది నేటి మార్కెట్ పరిస్థితులకు బాగా సరిపోయే పారదర్శక, ఖర్చుతో కూడుకున్న మరియు ద్రవ పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తోందన్నారు.

## రాపిడోతో ఏపి సర్కార్ ఒప్పందం




మార్కాపురం: భారతదేశంలో అతిపెద్ద రైడ్-షేరింగ్ ప్లాట్ఫామ్ అయిన రాపిడో, మహిళలకు అర్థవంతమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్‌తో చేతులు కలిపింది. అవగాహన ఒప్పందం ద్వారా అధికారికీకరించబడిన ఈ భాగస్వామ్యం ద్వారా, స్వయం సహాయక బృందం సభ్యులు చలనశీలత రంగంలో స్వయం సమృద్ధిగల సూక్ష్మ వ్యవస్థాపకులుగా మారడానికి వీలు కల్పించడం ద్వారా మద్దతు ఇవ్వడం రాపిడో లక్ష్యంగా పెట్టుకుంది.

రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంట్వి భాగం కింద మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ ఎంఈపిఎంఏ నైపుణ్యాభివృద్ధి మరియు ఆర్థిక సాధికారత ద్వారా మహిళల జీవితాలను మెరుగుపరచడానికి చురుకుగా పనిచేస్తోంది. రాపిడోతో భాగస్వామ్యం ద్వారా, మహిళలు చలనశీల శ్రామిక శక్తిలో ఏకీకృతం కావడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంలో సహాయపడటానికి ఎంఈపిఎంఏ మరో ముఖ్యమైన అడుగు వేస్తోంది.

ఈ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రశంసిస్తూ, "ఆంధ్రప్రదేశ్ అంతటా స్వావలంబన కలిగిన మహిళా సూక్ష్మ వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము.

వాహనాలను సమకూర్చుకోవడానికి ఆర్థిక సహాయం అందించడానికి సంతోషిస్తున్నాము. ఎస్హెచ్జిలకు వారి ఈఎంఐలతో మద్దతు ఇవ్వడంలో మరియు చలనశీలత రంగంలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో రాపిడో నిబద్ధత మహిళా-కేంద్రీకృత రవాణా పరిష్కారం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

ఈ భాగస్వామ్యం మహిళలను శక్తివంతం చేయడానికి మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలను బలోపేతం చేస్తుంది" అని అన్నారు.

## గ్లెన్‌మార్క్ న్యూట్రిషన్ అవార్డ్స్ 2025

ముంబై : గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం గ్లెన్ మార్క్ ఫౌండేషన్ గ్లెన్ మార్క్ న్యూట్రిషన్ అవార్డుల 5వ ఎడిషన్‌ను పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఐడిఓబిఆర్ ఓతో భాగస్వామ్యంలో జరిగిన మా ప్రాసెస్ భాగస్వామి, యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్ వర్క్ ఇండియా, స్థిరత్వ భాగస్వామి మరియు ఐఎంపి యాక్ట్ న్యూట్రిషన్, పర్యావ రణ వ్యవస్థ భాగస్వామి. ఆవిష్కరణ, ప్రభావం మరియు స్థిరత్వం ద్వారా పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి గ్లెన్మార్క్ యొక్క నిబద్ధతను ఈ చొరవ పునరుద్ఘాటిస్తుంది. దేశవ్యాప్తంగా 168 జిల్లాలను కవర్ చేసే 22 రాష్ట్రాల నుండి 403 కంటే ఎక్కువ ఎంట్రీలతో అవార్డులకు అద్భుతమైన స్పందన లభించింది. మహారాష్ట్ర ప్రభుత్వంలోని మదర్-చైల్డ్ హెల్త్ & న్యూట్రిషన్ మిషన్లో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాజు జోత్కర్, ముంబై ఇండియా కంట్రీ ఆఫీస్లోని ఎస్బిసి స్పెషలిస్ట్ సోనాలి ముఖర్జీ అధ్యక్షత వహిం చిన గౌరవనీయ జ్యూరీబీ మరియు డాక్టర్ వీణా యార్డి (ఫుడ్స్, న్యూట్రిషన్ &డైటెటిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, కాలేజ్ ఆఫ్ హోమ్ సైన్స్, నిర్మల నికేతన్ ఎంపిక ప్రక్రియ అంతటా పోషకాహార వకాత్వంపై అమూల్యమైన అంతర్దృష్టులను అందించారు. ఈ సందర్భంగా, గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ కార్పొరేట్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరిల్ పింటో మాట్లాడుతూ, "గ్లెన్ మార్క్ ఫౌండేషన్లో, ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన ప్రపంచానికి పునాది అని మేము నమ్ముతున్నాము. పోషకాహారం పట్ల మా నిబద్ధత సామాజిక శ్రేయస్సు కోసం దీర్ఘకాలిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంవత్సరం అవార్డు సమర్పణలు పోషకాహారాన్ని మెరుగుపరచడానికి వ్యూహాలను మాత్రమే కాకుండా స్థిరమైన, దీర్ఘకాలిక పరిష్కా రాలను కనుగొనండి. మా విజేతలు దృష్టి, ఆవిష్కరణ మరియు వ్యూహంతో మనం పోషకా హార లోపాన్ని ఎదుర్కోగలమని నిరూపించారు. ప్రతి బిడ్డకు పోషకాహారం అందించబడే మరియు ప్రతి సమాజం స్థిరమైన ప్రపంచంలో అభివృద్ధి చెందే భవిష్యత్తు కోసం మేము పని చేస్తాము. అన్నారు.




## గురుగ్రామ్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీకి మారుతీ సుజుకి బాసట

గురుగ్రామ్ : మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ తన సిఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా గురుగ్రామ్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (GMDA) మరియు ఉత్క్రిష్ట్ సొసైటీ ఫర్ సేఫ్ హర్యానా (హర్యానా స్టేట్ పోలీస్కి చెందిన సొసైటీ)తో ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ని అమలు చేయడానికి భాగస్వామ్యం చేసింది. 400 కెమెరాలు మరియు రాడార్ వ్యవస్థ సహాయంతో గురుగ్రామ్లోని 40 కిలోమీటర్లు విస్తరించి ఉన్న 4 రోడ్ స్ట్రెచ్లలో 23 జంక్షన్లలో ఐటిఎంఎస్ వ్యవస్థాపించబడుతుంది మరియు నిర్వహించబడుతుంది.

ఈ ప్రాజెక్ట్ MSIL ద్వారా CSR చొరవగా నిధులు సమకూరుస్తుంది. ఈ కెమెరాల కోసం ఐటిఎంఎస్ మారుతీ సుజుకిచే ఏర్పాటు చేయబడుతుంది మరియు GMDA వ్యవస్థతో అనుసంధానించ బడుతుంది.

గురుగ్రామ్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్యామల్ మిశ్రా మాట్లాడుతూ, "గురుగ్రామ్ యొక్క వేగవంతమైన అభివృద్ధితో, నగరంలో ట్రాఫిక్కు సంబంధించిన సవాళ్లు అనేక రెట్లు పెరిగాయి. మారుతి సుజుకి చొరవ ట్రాఫిక్ ఉల్లంఘనలను సమర్థవంతంగా గుర్తించడంలో, చట్ట అమలును మెరుగుపరచడం లో మరియు రహదారి భద్రతను పెంపొందించ ్డంలో సహాయపడుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. అని అన్నరు.







## షారుఖ్ ఖాన్‌తో క్యాస్ట్రోల్ తాజా ప్రచారం

ముంబై : కాస్ట్రోల్ ఇండియా, దేశంలోని ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు, దాని ప్రధాన ద్విచక్ర వాహన ఇంజిన్ ఆయిల్ బ్రాండ్ అయిన క్యాస్ట్రోల్ యాక్టివ్ పునః ప్రారం భానికి మద్దతుగా అధిక-ప్రభావ మార్కెటింగ్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఇంజిన్ వేడెక్కకుండా అత్యుత్తమ 3 రెట్ల రక్షణను అందించడానికి రూపొందించిన ఈ ఉత్పత్తి నవీకరణకు బ్రాండ్ అంబాసిడర్ షారుఖ్ ఖాన్ నటించిన బహుళ-ఛానల్ ప్రచారం మద్దతు ఇస్తుంది.

"క్యాస్ట్రోల్ యాక్టివ్ కథ సరళమైనప్పటికీ ప్రభావవంతమైనది తీవ్రమైన పరిస్థితుల్లో రక్షణను అందిస్తుంది. దీనిని సమర్థంగా ప్రతిబింబించగల వ్యక్తి షారుఖ్ ఖాన్ కంటే ఇంకెవరు ఉన్నారు? అతని ఆన్-స్క్రీన్ ఆకర్షణ ఉత్పత్తి యొక్క బలమైన వాగ్దా నంతో కలిసి అత్యంత ప్రభావశీలమైన కథనం రూపుదిద్దుకుంది," అని మిస్టర్. సుకేష్ నాయక్, చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, ఓగిల్వీ ఇండియా తెలిపారు. "ఈ ప్రచారంలో, మేము ఉత్పత్తి పనితీరును బలమైన కథా కథనంతో సమ్మిళితం చేసి, మిలియన్ల మంది బైకర్లతో అనుసంధానమయ్యే అనుభవాన్ని సృష్టించామన్నారు. "మీరు తెరపై నేరస్థులను వెంబడిం చినా లేదా నిజజీవిత ట్రాఫిక్ను నావిగేట్ చేసినా వేడి కనికరం లేకుండా ఉంటుంది" అని షారుఖ్ ఖాన్ అన్నారు.

"క్యాస్ట్రోల్ యాక్టివ్ యొక్క 3 రెట్ల రక్షణ ఇంజిన్లు చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉండేలా చేస్తుంది. బైకులు కదులుతూనే ఉంటాయి. ఈ ప్రచారంలో క్యాస్ట్రోల్తో కలిసి పనిచేయడం చాలా బాగుంది, ఈ అద్భుతమైన ఉత్పత్తిని భారతదేశంలోని ప్రతి రైడర్తో అనుసంధానించే విధంగా జీవితానికి తీసుకువచ్చిందన్నారు.

## సిడికె గ్లోబల్ సారధ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హైదరాబాద్ : సిఐఐ ఇండియన్ ఉమెన్ నెట్ వర్క్ (ఐడబ్ల్యుఎన్) తెలంగాణ సహకారంతో సిడికె గ్లోబల్, అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా ప్రత్యేక ప్యానెల్ చర్చను విజయ వంతంగా నిర్వహించింది.

"యాక్సిలరేటింగ్ యాక్షన్: ఎలిమినేట్ అన్ సీన్ బ్యారియర్స్ ఎలిమినేట్ టు రైజ్" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం మహిళా నాయకత్వానికి సవాళ్లు మరియు అవకాశాలను అన్వేషించింది.

విశిష్ట ప్యానెల్‌లో శ్రీమతి హేమ ఎం శ్రీనివాస్, సిఐఐ ఇండియన్ ఉమెన్ నెట్వర్క్తెలంగాణ వైస్ చైర్ వుమన్ మరియు టాలెంట్ ఎన్ హాన్స్ మెంట్ కన్సల్టెంట్‌బీ శ్రీమతి. లక్ష్మీ నాయర్,ఐపిఎంలో ఎగ్జిక్యూటివ్ పార్టనర్‌బీ ఆశిష్ సక్సేనా, సిడికె గ్లోబల్‌లో హెడ్‌హెచ్ఆర్ బీ శ్రీమతి. షాన్లీ ముఖర్జీ, సిడికె గ్లోబల్లో సీనియర్ డైరెక్టర్‌బీ మరియు సందీప్ కుమార్ జైన్, సిడికె గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్. తదితరులు పాల్గొన్నారు.

శ్రీమతి. హేమ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రపంచ వ్యాప్తంగా, మహిళలు సీనియర్ నాయకత్వ పాత్రలలో సమాన నిష్పత్తిని కలిగి ఉండరు, మరియు భారతదేశంలో, నిష్పత్తులు ఇంకా తక్కువగా ఉన్నాయి. మహిళలు తమ అవసరాలను బహిరంగంగా వ్యక్తం చేయడం, తమ కోసం చర్చలు జరపడం మరియు వ్యవస్థాగత పక్షపాతాలను విచ్ఛిన్నం చేయడంలో ఎదురయ్యే సవాళ్ల వరకు దీనికి కారణాలు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశపూర్వక చర్యలు తీసుకోవడం మరియు మహిళలు అభివృద్ధి చెందే వాతావరణాన్ని పెంపొందించడం పై ఇప్పుడు దృష్టి పెట్టాలి. అన్నారు.





**తెలంగాణ ప్రభుత్వము**
**ఫారం - 7**
(చట్టం 2013/30 - లోని సెక్షన్ 19 (1) లోని సబ్ రూల్ (1) - రూల్ 25 ప్రకారం)
(కలెక్టర్/అదనపు కలెక్టర్/స్పెషల్ కలెక్టర్, భూసేకరణ/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ)
**రూఢీ ప్రకటన**

**ఫైల్ నెం. సి/355/2023** **తేది: 23-12-2024**

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు నల్లగొండ గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరచిన నల్లగొండ జిల్లాలో **దామరచర్ల** మండలం **దిలావర్ పూర్** గ్రామములో విస్తీర్ణం **ఎ .3.17** గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తము ఎ.ఎం.ఆర్.పి. లో భాగంగా NSP CADA ROAD కొరకై అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున నల్లగొండ జిల్లలో **దామరచర్ల** మండలం **దిలావర్‌పూర్** గ్రామములో విస్తీర్ణం **ఎ. 3.17** గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన భూమి NSP CADA ROAD నిమిత్తం అవసరమై నందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయడమైనది.

**గ్రామం: దిలావర్‌పూర్ NSP CADA ROAD మండలం: దామరచర్ల**

| క్రమ సంఖ్యం | సర్వే నెం. | టైటిల్ స్వభావము | భూమి స్వభావము | విస్తీర్ణం | పట్టాదారు పేరు తండ్రి పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | భూమిపై చెట్లు/ నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 0.03 | కేలావత్ జాను తండ్రి బడియ | | | | | |
| | | | | 0.02 | ధనావత్ జానకమ్మ | | | | | |
| | | | | 0.05 | భర్త పెద్ద జంక్య | | | | | |
| 1 | 481 | పట్టా | మెట్ట | 0.02 | ధనావత్ సిద్దమ్మ భర్త సేవ్య గోలి వెంకట్ రెడ్డి తండ్రి రాం రెడ్డి (సాదాబై నామా పత్రం పట్టా దారు నుండి ఉట్కూరు చిన నారాయణ రెడ్డి) | వి.బి | 479 | 480 | 481 | లేవు |
| | | | | 0.02 | అక్కిరాజు రవి తండ్రి సూర్య నారాయణ | | | | | |
| 2 | 482 | పట్టా | మెట్ట | 0.07 | ధరావత్ తులసిభర్త జన్య నాయక్ | 481 | 484 | 479 | 485 | లేవు |
| | | | | 0.04 | ధరావత్ మిరియాలి భర్త పెద్ద హంశ (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| 3 | 483 | పట్టా | మెట్ట | 0.03 | ధరావత్ తులసి భర్త జన్య నాయక్ (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు మరియు WP 16588/2018 లో కక్షి దారుగా ఉన్నారు) | | | | | |
| | | | | 0.03 | ధరావత్ భద్రు తండ్రి చిన్న వీర్య | | | | | |
| | | | | 0.05 | ధరావత్ కున్య తండ్రి చిన్న వీర్య | | | | | |
| 4 | 480 | పట్టా | మెట్ట | 0.02 | ధరావత్ జ్యోతి భర్త రమేష్ (మామగారి నుండి రెవిన్యూ రికార్డు ద్వారా) | వి.బి | 479 | 470 | 481 | లేవు |
| | | | | 0.02 | షేక్. షహర బేగం భర్త చాంద్ మియా (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) ధరావత్ జాని తండ్రి హేమ్లు (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| | | | | 0.08 | ధరావత్ హుంష్య తండ్రి సైద | | | | | |
| 5 | 470 | పట్టా | మెట్ట | 0.06 | కేతావత్ నీల భర్త రాంజీ | వి.బి | 471 | 469 | 480 | లేవు |
| | | | | 0.03 | కేతావత్ శ్రీ రాములు తండ్రి సేవ్య (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| | | | | 0.04 | వాంకుడావత్ లక్ష్మి భర్త హతిరాం (సాగులో ఉన్నారు కానీ డెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| 6 | 467 | పట్టా | మెట్ట | 0.01 | ధరావత్ జ్యోతి భర్త బాబు (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | 468 | 466 | 465 | 471 | లేవు |
| | | | | 0.01 | ధరావత్ జ్యోతి భర్త బాబు (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| | | | | 0.02 | కేతావత్ సత్య తండ్రి రాములు | | | | | |
| 7 | 468 | పట్టా | మెట్ట | 0.02 | కేతావత్ రవి తండ్రి రాములు | 469 | 467 | 329 | 470 | లేవు |
| | | | | 0.02 | కేతావత్ శ్రీను తండ్రి రాములు | | | | | |
| | | | | 0.01 | కేతావత్ శంకర్ తండ్రి వీర్య | | | | | |
| | | | | 0.01 | కేతావత్ శ్రీను తండ్రి వీర్య | | | | | |
| 8 | 465 | పట్టా | మెట్ట | 0.09 | వాంకుడావత్ లక్ష్మి భర్త హతిరాం | 468 | 466 | 463 | 467 | లేవు |
| 9 | 463 | పట్టా | మెట్ట | 1/2 | కేతావత్ రవీందర్ తండ్రి చిన్య (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు మరియు WP 16588/2018లో కక్షి దారుగా | 329 | 461 | 462 | 465 | లేవు |
| | | | | 0.02 1/2 | వాంకుడావత్ పార్థు తండ్రి చిన్య (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | | | | | |
| | | | | 0.10 | గంధం వెంకటేశ్వర్లు తండ్రి లింగయ్య | | | | | |
| 10 | 462 | పట్టా | మెట్ట | 0.03 | గంగుల మల్లయ్య తండ్రి నర్సయ్య | 330 | 461 | 460 | 465 | లేవు |
| | | | | 0.03 | గంధం సోమయ్య తండ్రి లింగయ్య | | | | | |
| 11 | 330 | పట్టా | మెట్ట | 0.03 | గంధం దుర్గమ్మ భర్త సోమయ్య | 331 | 462 | 329 | 332 | లేవు |
| | | | | | షేక్. రంజాన్ తండ్రి యూసుఫ్ ఆలీ | | | | | |
| 12 | 333 | పట్టా | మెట్ట | 0.02 | వాంకుడావత్ ఊద్య తండ్రి సక్రు | 321 | 332 | 332 | 331 | లేవు |
| | | | | 0.02 | పాలోని శ్రీనయ్య తండ్రి సైదయ్య | | | | | |
| | | | | 0.02 | పాలోని మట్టయ్య తండ్రి సైదయ్య | | | | | |
| 13 | 331 | పట్టా | మెట్ట | 0.02 | భుమా సైది రెడ్డి తండ్రి నర్సిరెడ్డి (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | 323 | 330 | 332 | 329 | లేవు |
| | | | | 0.07 | వాంకుడావత్ ఊధ్య తండ్రి సక్రు | | | | | |
| 14 | 332 | పట్టా | మెట్ట | 0.02 | వాంకుడావత్ సీత తండ్రి సక్రు (సాగులో ఉన్నారు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | 320 | 460 | 321 | 333 | లేవు |
| | | | | 0.02 | వాంకుడావత్ రాగ్య తండ్రి సక్రు | | | | | |
| | | | | 0.08 | కుందూరు కృష్ణా రెడ్డి తండ్రి వెంకటనర్సింహ్మా రెడ్డి | | | | | |
| 15 | 321 | పట్టా | మెట్ట | 0.01 | సయ్యద్ మహబూబ్ అలీ తండ్రి యుసూఫ్ అలీ (సాగులో ఉన్నాడు కాని రెవిన్యూ రికార్డులో లేరు) | 322 | 332 | 323 | 321 | లేవు |

**మొత్తం విస్తీర్ణంఎ.3.17 గుంటలు**

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై ఎట్టి అభ్యంతరాలు రాలేనందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీచేయడ మైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం మరియు జీవనోపాధి కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు, ఎ.యం.అర్. ప్రాజెక్ట్, విభాగము - 1, నల్లగొండ నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), ఎ.ఎం.ఆర్.పి. విభాగము-1, నల్లగొండ
సం/ అదనపు కలెక్టరు, నల్లగొండ
సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR.Ro.No.755/LA-PP/ADVT/PUB/2024-25

# మారిషస్ దేశ పర్యటనకు ప్రధాని మోడీ

**ఆ దేశ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు..**

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ మారిషస్ దేశ పర్యటనకు వెళ్తున్నారు. మార్చి 12న జరిగే ఆ దేశ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మంగళవారం నుంచి రెండు రోజులు పాటు ఈ పర్యటన జరుగుతుంది. రెండు దేశాలు కూడా అనేక ఒప్పందాలపై సంతకాలు చేయనున్నాయి. సరిహద్దు ఆర్థిక నేరాలను ఎదుర్కోవడం, వాణిజ్యం పెంపు, వివిధ రంగాల్లో సహకారంపై ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకోనున్నాయి. శనివారం జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ, కెపాసిటీ బిల్డింగ్, ద్వైపాక్షిక వాణిజ్యం, సరిహద్దు ఆర్థిక నేరాలను ఎదుర్కోవడం మరియు చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం వంటి రంగాలలో ఇరుపక్షాలు అనేక ఒప్పందాలపై సంతకం చేస్తాయని అన్నారు. మారిషస్ని సముద్ర పొరుగు దేశంగా మారిషస్ ని మిస్రీ అభివర్ణించారు. గత 10 ఏళ్లలో రెండు దేశాల మధ్య సంబంధాలు గణనీయంగా పెరిగాయని ఆయన అన్నారు. మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకల్లో భారత రక్షణ దళాలు, భారత నావికా దళానికి చెందిన ఓడ పాల్గొంటాయి. పశ్చిమ హిందూ మహాసముద్రంలో వ్యూహాత్మక మిత్రదేశంగా ఉంది. ఈ దేశ జనాబా 1.2 మిలియన్లు, దీంట్లో 70 శాతం మంది భారత సంతతికి చెందిన వారే. 2005 నుండి, భారతదేశం మారిషస్కు అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి, మారిషస్కు భారత ఎగుమతులు 462 మిలియన్ డాలర్లు కాగా, భారతదేశానికి మారిషస్ ఎగుమతులు 91.5 మిలియన్ డాలర్లుగా ఉంది. అధికారిక డేటా ప్రకారం, గత 17 సంవత్సరాలలో వాణిజ్యం 132 శాతం పెరిగింది.



# వికసిత భారత్‌తో నారీశక్తిదే ప్రధాన భూమిక

- మహిళామణులు వివిధ రంగాలలో రాణిస్తున్నారు
- దేశ పురోగమనంలో ఆద్యంతం మహిళలు కార్యోర్మణులు
- అత్యాచారం తరహాక్రూరమైన నేరాల్లో మరణశిక్ష
- ఇప్పటికే చాలా చట్టాలను సవరించాం
- నవసారిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు
- అనంతర బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్: గత పదేళ్లుగా మహిళ భద్రత కోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విభిన్న రంగాల్లో అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్న మహిళలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన సామాజిక మాధ్యమ వేదికలను అప్పగించారు. తద్వారా దేశ పురోగమనంలో ఆద్యంతం నారీశక్తి ప్రధాన పాత్రను గుర్తించడంలో తనదైన ప్రత్యేకతను ఆయన చాటుకున్నారు.
ఈ నేపథ్యంలో నేటి ఉదయం నుంచి విశిష్ట మహిళలు తమ విజయగాథలను అందరితో పంచుకుంటూ ఇతర మహిళలకు స్ఫూర్తి నివ్వడం ఆసక్తిగా గమనిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. వారి సంకల్ప శక్తి, విజయాలు మహిళల అపార సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. ఈ రోజున మాత్రమే కాదు... వికసిత భారత్ను రూపుదిద్దడంలో వారి కీలక పాత్రను నిత్యం కొనియాడుతూనే ఉంటామని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివసించే ఈ మహిళామణులు వివిధ రంగాలలో ఎంతగానో రాణించారు. అయితే, ఈ ప్రయాణంలోని అంతర్లీన ఇతివృత్తం- భారత నారీశక్తి ప్రతిభాపాటవాలే.
మహిళా లోకానికిగల అపార సామర్థ్యాన్ని వారి సంకల్పం శక్తి, విజయాలు ప్రస్ఫుటం చేస్తున్నాయి. అందుకే ఈ రోజున మాత్రమే కాకుండా వికసిత భారత్ను రూపుదిద్దడంలో వారి కృషిని మనం నిత్యం కొనియాడుతూనే ఉంటాం" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.
"ఒక అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే.. తల్లిదండ్రులు ఆమెను ప్రశ్నిస్తారు. కానీ, అబ్బాయిల విషయంలో మాత్రం అలా జరగదు. కానీ, వారిని కూడా ప్రశ్నించాలి. గడిచిన దశాబ్దంలో మహిళల భద్రత, మహిళలపై జరుగుతోన్న నేరాలను అరికట్టేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. నిబంధనలు, చట్టాలు కూడా మార్చాం. అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలు సవరించాం" అని ప్రధాని



పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. దేశ ఆత్మ గ్రామాల్లో ఉందని గాంధీజీ చెప్పిన మాటను గుర్తు చేసిన ఆయన.. మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా దానికి జత చేయాలనుకుంటున్నానని చెప్పారు. ట్రిపుల్ తలాక్కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షల మంది ముస్లిం మహిళల జీవితాలు నాశనం కాకుండా కాపాడామన్నారు. మహిళల సారథ్యంలోని ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని కార్యక్రమ ఆరంభంలో ప్రధాని మోదీ చెప్పారు.




# దిల్లీ మహిళలకు భాజపా సర్కారు శుభవార్త



దిల్లీ: అసెంబ్లీ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళా సమృద్ధి యోజనను త్వరలోనే అమలు చేస్తామని దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులైన మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించి రూ.5100 కోట్లను కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. "ఎన్నికల మేనిఫెస్టో హామీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సాయం పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తన నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో అశీష్ సూద్, పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు కూడా ఉన్నారని చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదు కేసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. దిల్లీ మహిళలకు ఆర్థిక సాయం పథకం ఆమోదం పొందిన విషయాన్ని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా వెల్లడించారు.
ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామని భాజపా ప్రచారం చేసింది. ఆమ్‌ఆద్మీ పార్టీ నెలకు రూ.2100 ఇస్తామని చెప్పగా.. భాజపా మాత్రం మరో నాలుగు వందలు పెంచింది. దీంతోపాటు పలు వ్యూహాలతో ముందుకెళ్లిన కాషాయ పార్టీ.. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే.

**కాంగ్రెస్‌లో భాజపా కోసం పనిచేస్తున్న వారిని**

# ఫిల్టర్ చేయాలి : రాహుల్



అహ్మదాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సి న అవసరం ఉందన్నారు. మన బాధ్యతలు నెరవేర్చేంత వరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు.
తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా భాజపా అందించిన పాలన విఫలమైందని.. గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడం లేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైన మార్గాన్ని చూపించలేకపోతోందని అభిప్రాయపడ్డారు. "గుజరాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో రెండు రకాలున్నారు. నిజాయతీగా పనిచేస్తూ ప్రజలను గౌరవిస్తూ, వారి కోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకునేవారు ఒకరు. రెండో రకానికి వస్తే.. ప్రజలతో సంబంధాలు కొనసాగించకుండా వారితో దూరంగా ఉండటమే కాకుండా గౌరవం కూడా ఇవ్వరు. ఇందులో సగం మంది భాజపాతో ఉన్నారు" అని కీలక వ్యాఖ్యలు చేశారు.

# రన్యారావు కేసులో రంగలోకి సీబీఐ




న్యూఢిల్లీ: బంగారం అక్రమ రవాణా కేసులో కన్నడ నటి రన్యారావు అరెస్టు సంచలనం కావడంతో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రంగంలోకి దిగింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల ద్వారా విదేశాల నుంచి ఇండియా లోకి అక్రమంగా బంగారం తరలిస్తున్న స్మగ్లర్లపై కేసు నమోదు చేసింది. రన్యారావు అరెస్టు వెలుగులోకి రావడంతో మరిన్ని స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు అక్రమంగా ఇండియాకు బంగారం తరలించే అవకాశాలపై సీబీఐని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (DRI) అప్రమత్తం చేసిన నేపథ్యంలో సీబీఐ కార్యాచరణకు దిగింది.
దుబాయ్ నుంచి బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన రన్యారావును గత సోమవారం రాత్రి డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. ఆమె నుంచి 14.2 కిలోల అక్రమ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాను తరచు దుబాయ్, అమెరికా, యూరప్ వెళ్లేదాన్నని డీఆర్ఏ విచారణలో రన్యారావు అంగీకరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో రన్యారావు వెనుక అక్రమ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఏదైనా ఉందా అనే కోణం నుంచి ప్రస్తుతం డీఆర్ఐ ఆరా తీస్తోంది. ఇదే క్రమంలో సీబీఐని అప్రమత్తం చేయడంతో అక్రమ గోల్డ్ స్లగ్లింగ్ కేసులో డీఆర్ఐ సహకారంతో దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. దర్యాప్తులో భాగంగా రెండు టీమ్‌లను బెంగళూరు, ముంబై విమానాశ్రయాలకు పంపింది.

**సీబీఐ పాత్ర ఏమిటి?**

విదేశాల నుంచి బంగారం అక్రమ రవాణాకు సహకరిస్తున్న స్మగర్ల నేషనల్ నెట్‌వర్క్‌ను కనిపెట్టడంతో పాటు విమానాశ్రయాల వల్ల వీరికి ఎవరి నుంచి సహకారం అందుతోందనే విషయాలపై సీబీఐ దర్యాప్తు జరుపనుంది. కస్టమ్స్, పోలీస్, విమానాశ్రయ అధికారులతో సహా ప్రభుత్వాధికారుల ప్రమేయంపై ఆరా తీయనుంది. దర్యాప్తు తదుపరి దశలో రన్యారావును సీబీఐ కస్టడీలోకి తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.

# అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించిన భారత్

- నా చర్యల వల్లే సాధ్యమైందన్న ట్రంప్
- ఇప్పటికే అమెరికా వాణిజ్య మంత్రితో పీయూష్ గోయల్ చర్చలు
- ఏప్రిల్ 2 నుంచి అమలు కానున్న సుంకాలు
- అమెరికా నుంచే ఆయుధాలను కొనాలని సూచన

వాషింగ్టన్ అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి భారత్ అంగీకరించిందని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. భారత్ అత్యధిక సుంకాలు విధించే దేశమని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు. ఇదంతా తాము సుంకాల గురించి బహిర్గతం చేయడం వల్లే సాధ్యమైందని ట్రంప్ అన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం.. భారత్ చర్యలను తాము బహిరంగ పరచడం వల్లే సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. వైట్ హౌస్లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి సుంకాల అంశాన్ని ప్రస్తావించారు.
అమెరికా వాణిజ్య శాఖ మంత్రితో చర్చలు జరిపేందుకు భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వాషింగ్టన్ వెళ్లిన సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. రెండు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే ఇరువురికీ ప్రయోజనకరమని విదేశాంగ శాఖ ప్రకటించింది. రెండు ప్రభుత్వాలు వాణిజ్య ఒప్పందాలకు సంబంధించిన చర్చలను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెట్టాయని అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. దీని వల్ల టారిఫ్ల అడ్డంకులు తొలగిపోతాయన్నారు. భారత్ చైనాలపై ట్రంప్ విధించిన సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమలు కానున్నాయి. ఈ క్రమంలో భారత దేశ ప్రభుత్వం అమెరికాతో డిప్లొమేటిక్గా వ్యవహరిస్తోంది.
మరోవైపు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా త్వరలో భారత్‌లో అడుగుపెట్టనుంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110 శాతం సుంకాలు విధిస్తోంది. ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్పై బహిరంగంగా విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అయితే భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
ఇది ఇలా ఉండగా.. భారత్ ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడడాన్ని మానుకోవాలని యూఎస్ వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ చెప్పారు. అప్పుడే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని తెలిపారు. ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలను




అందించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. యూఎస్ డాలర్ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ యత్నిస్తే ఇరు దేశాల సంబంధాలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

**కెనడా, మెక్సికోలకు ఊరట**

కెనడా, మెక్సికోల వస్తువులపై విధించిన 25 శాతం సుంకాల అమలు విషయంలో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. ఆ దేశాల నుంచి దిగుమతి అయ్యే అనేక వస్తువులపై సుంకాలను మరో నెల రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇంతకుముందు కూడా ట్రంప్ కెనడా, మెక్సికోలపై సుంకాల అమలు వాయిదా వేశారు.

## భారత్‌పై చైనా-పాక్ కుట్రలు : ఆర్మీ చీఫ్



ఇంటర్నెట్‌డెస్క్: చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.
"వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ద్వివేది వెల్లడించారు.
ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

# బందీల విడుదలపై ట్రంప్‌వి ద్వంద్వ ప్రమాణాలు

**హమాస్ విమర్శలు**

గాజా బందీల విడుదల వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరును హమాస్ తప్పుపట్టింది. ఆయన ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆరోపించింది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ తమపై ఒత్తిడి తెచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని హమాస్ ప్రతినిధి ముషిర్ అల్ మస్రీ వ్యాఖ్యానించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అమెరికా అధికారులు హమాస్తో నేరుగా చర్చలు జరుపుతున్నట్టు శ్వేతసౌధం ధ్రువీకరించిన వేళ ముషిర్ అల్ మస్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. "గాజాలో స్థిరత్వం సాధించేందుకే అమెరికాతో హమాస్ చర్చలు జరుపుతోంది. కానీ, గాజాలో కాల్పుల విరమణ అంశం ప్రమాదకరంగానే ఉంది. చర్చలకు సిద్ధంగా ఉన్నా కూడా మాపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంధిని పొడిగించి గాజాకు అందాల్సిన కీలక సహాయాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ కుట్ర పన్నుతోంది. హమాస్ మాత్రం బందీల సమస్యను పరిష్కరించాలనుకుంటోంది" అని పేర్కొన్నారు.

**ట్రంప్ తటస్థంగా ఉండాలి..**

"ఈ యుద్ధాన్ని ముగించడంతో పాటు బందీలను పూర్తిగా విడుదల చేయాలని భావిస్తున్నాం. పాలస్తీనియన్ ఖైదీలను విస్మరిస్తూ.. ఇజ్రాయెల్ బందీల విడుదలపై ట్రంప్ దృష్టి పెడుతున్నారు. అమెరికాతో చర్చలు జరిగినప్పుడల్లా హమాస్ పై బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారి డిమాండ్లను పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని




చెబుతున్నారు. అమెరికా పక్షపాతంగా వ్యవహరిస్తోంది. జోబైడెన్ పాలన మాదిరి కాకుండా ట్రంప్ తటస్థంగా ఉండాలని కోరుతున్నా. బెదిరింపుల ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని ముషిర్ పేర్కొన్నారు. కాగా.. తమ సంస్థ చెరలో ఉన్న మిగిలిన బందీలను విడుదల చేయకుంటే గాజాను మరింత నాశనం చేస్తానని ట్రంప్ హమాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను చెప్పినట్లు చేయకపోతే హమాస్కు చెందిన ఒక్క వ్యక్తి కూడా సురక్షితంగా ఉండడంటూ హెచ్చరించారు. ఆయన మాటలను హమాస్ మాత్రం పట్టించుకోలేదు. శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పుడే మిగిలిన బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అయితే.. అమెరికా అధికారులు హమాస్తో నేరుగా చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించిన వేళలో హమాస్ మరోసారి ట్రంప్ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

# ఛావా ఎఫెక్ట్.. గుప్త నిధుల వేటలో ఊళ్లకు ఊళ్లు!



బుర్హాన్‌పూర్, మధ్యప్రదేశ్: రాత్రయితే చాలు ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. రాత్రంతా టార్చ్‌లైట్లు వేసుకుంటూ తవ్వకాలు జరుపుతున్నారు. జల్లెడలు, మెటల్ డిటెక్టర్లు వినియోగిస్తున్నారు. ఎవరికి వారు బంగారం, వెండి నాణేలు దొరికాయంటూ ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో చీకటి పడితే చాలు ఊళ్లకు ఊళ్ల ప్రజలు ఆ ప్రాంతంలో గుప్తనిధుల వేట సాగిస్తున్నారు. ఇదీ గత కొన్ని రోజులు మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లోని అసిర్‌గఢ్ కోట వద్ద పరిస్థితి. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన 'ఛావా' చిత్రంలో ఈ ప్రాంతాన్ని బంగారం గనులు న్నాయంటూ పేర్కొనడం ఈ గుప్త నిధుల ప్రచారానికి ఆజ్యం పోసింది. స్థానికంగా జాతీయ రహదారుల పనుల్లో భాగంగా దర్గా సమీపంలో జేసీబీ సాయంతో ఇటీవల మట్టి తవ్వకాలు చేపట్టారు.
ఆ మట్టిని కోట ఉండే గ్రామానికి సమీపంలో ఓ పొలంలో పారబోశారు. ఆ మట్టిలో స్థానికంగా ఉండే కూలీలు పురాతన నాణేలను గుర్తించారు. వాటిని మొఘలుల కాలం నాటి బంగారం, వెండి నాణేలుగా కొందరు ప్రచారం చేశారు. ఆ ప్రచారం ఆ నోటా ఈ నోటా పాకి గుప్త నిధులు ఉన్నాయన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల వారు గుప్తనిధుల వేట మొదలు పెట్టారు. 'ఛావా' చిత్రంలో మొఘలుల కాలంలో ఈ ప్రాంతం ఛత్రపతి శంభాజీ మహారాజుకు మిలటరీ క్యాంప్‌గా ఉండేదని, బంగారం గనులు ఉండేవని పేర్కొనడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది.

**కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న వారిని ఫిల్టర్ చేయాలి**

దీంతో రాత్రయితే చుట్టు పక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. తవ్వకాలు జరుపు తున్నారు. "కొంతమందికి నాణేలు దొరకుతున్నాయి. రోజు రోజుకూ వీరి సంఖ్య పెరుగుతోంది. ఎక్కడెక్కడి నుంచో ప్రజలు వస్తున్నారు. ఎవరికి వారు తమకు దొరికాయంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పట్వారీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదు" అంటూ స్థానికుడు ఒకరు వాపోయారు. మొఘలుల కాలంలో బుర్హాన్‌పూర్ సంపన్న నగరాల్లో ఒకటని చరిత్రకారులు పేర్కొంటున్నారు.
యుద్ధ సమయాల్లో స్థానికులు తమ సంపదను భద్రంగా పూడ్చిపెట్టేవారని చెబుతున్నారు. ఈ కారణం వల్లే ఎవరైనా తవ్వకాలు జరిపితే నాణేలు దొరికే అవకాశం లేకపోలేదని పేర్కొంటున్నారు. అదే సమయంలో అనధికారిక తవ్వకాల వల్ల విలువైన చారిత్రక సంపదకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.
దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసు యంత్రాంగం అనధికారిక తవ్వకాలపై తాజాగా దృష్టి సారించింది. తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని బుర్హాన్‌పూర్ ఎస్పీ వెల్లడించారు.

# బాబే బ్రాండ్ ఎంబాసిడర్



న్యూఢిల్లీః కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు గారు అడ్వాంటేజ్ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్ లో మంత్రి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిపూర్ణత సాధించాను. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నా బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తున్నాను. స్టాన్ ఫోర్ట్ ఎంబీయే బిజినెస్ కు మంచిది. రాజకీయాలకు పాదయాత్ర చాలా ముఖ్యం. పాదయాత్ర రాజకీయాల్లో ఎంబీయే వంటిది. పాదయాత్ర ద్వారా సమస్యలను మరింత బాగా అర్థంచేసుకోగలగుతున్నాను. నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నాను.

**విఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం**

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం. ఇందులో మరో ఆలోచనకు తావులేదు. వైటూకే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఏపీ వంతు. నైపుణ్యం గలిగిన మానవ వనరులు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకువెళ్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు తీసుకు వస్తున్నాం. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలో వచ్చింది. ఈ నెలాఖరునాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా ప్రజలకు అందించనున్నాం. కుల ధ్రువ పత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులను సులభంగా వాట్సాప్ సేవలో పొందవచ్చు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్‌లో మరిన్ని సేవలను ప్రజలక అందుబాటులోకి తీసుకువస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కు అందరూ సిద్ధంగా ఉండాలి. కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబుగారు అడ్వాంటేజ్ కర్టాటకకు బెంగుళూరు, తమిళనాడు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ సిటీలు ఉన్నాయి. కానీ ఏపీకి మాత్రం చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. ఆయనే మాకు అడ్వాంటేజ్. ఈ శుక్రవారం టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నైపుణ్యగణన కంటే కుల గణన చాలా సులభం. రాష్ట్రంలో నైపుణ్య గణనను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం.

**ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం**

త్రిభాషా విధానంతో మాతృభాషకు అన్యాయం జరుగుతుందని భావించడం లేదు. భారతదేశంలోని భాషా వైవిధ్యమే దానిని అడ్డుకుంటుంది. ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం.




# అమెరికా నుంచి ఎన్నారైలు జంప్.!

## ట్రంప్ నిర్ణయాలతో వెనుదిరుగుతున్నభారతీయ సంతతి
## తల్లిదండ్రులకు గ్రీన్ కార్డ్ ఉన్నా పిల్లల పరిస్థితి అగమ్మగోచరం
## రెండు లక్షల మందిపై బహిష్కరణ వేటు తప్పదా?

**అమెరికాలో ఉన్న భారతీయులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు డొనాల్డ్ ట్రంప్.. ట్రంప్ దెబ్బకు అక్కడి భారతీయులు వణికిపోతున్నారు. ఇప్పటి వరకూ అక్రమ వలసదారులకు షాక్ తగలగా.. ఇప్పుడు, తల్లిదండ్రులపై ఆధారపడి అమెరికాలో ఉంటున్న యువతకు కూడా కష్టాలు మొదల్యాయి. అమెరికాలోని భారత సంతతి యువతలో దాదాపు రెండు లక్షల మందిపై బహిష్కరణ వేటు తప్పేలా లేదు. గ్రీన్ కార్డుల కోసం దశాబ్దాలుగా వేచి ఉన్న వీరందరికీ.. 21 ఏళ్లు దాటినా గ్రీన్ కార్డ్ రాకపోవడంతో తీవ్ర సమస్యలో కూరుకుపోయారు. అసలు, ఏంటీ సమస్య..? తల్లిదండ్రులకు గ్రీన్ కార్డ్ ఉన్నా.. వాళ్ల పిల్లలను ఎందుకు తరిమేస్తున్నారు..? ఇప్పుడు, వీళ్లంతా అమెరికాకు గుడ్ బై చెప్పాల్సిందేనా..? మరిన్ని వివరాలలోకి వెళితే...**




హెచ్ 1 బీ వీసాదారుల పిల్లలు మైనర్లుగా అమెరికాకు వెళ్లి, అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసి, ఇప్పుడు తిరిగి స్వదేశం తిరిగిరావాల్సిన పరిస్థితి ఉంది. తల్లిదండ్రులతో పాటు మైనర్లుగా యూఎస్ వెళ్లి, ఇప్పుడు మైనారిటీ తీరి, 21వ పుట్టినరోజుకు చేరుకుంటున్న పిల్లలు దారుణమైన సందిగ్ధతను ఎదుర్కొంటున్నారు.




### దశల వారిగా మెజారిటీ భారతీయుల్ని తరిమేసే ప్లాన్

ఏ ముహుర్తాన డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండో దఫా ప్రెసిడెంట్ అయ్యారో.. అప్పటి నుండీ లక్షల మంది భారతీయులకు నిద్ర కరువయ్యింది. ఇన్నాళ్లూ, 'అమెరికాలోనే మా ఇల్లు.. అమెరికాలోనే మా జీవితం%
%' అనుకున్నవారికి వాళ్ల అమెరికన్ డ్రీమ్ ఒక కలగానే మిగిలేలా ఉంది. 'నిజంలో మీరంతా అమెరికాలో ఉండటానికి అర్హులు కాదంటూ' ప్రెసిడెంట్ ట్రంప్.. దశల వారిగా మెజారిటీ భారతీయుల్ని తరిమేసే ప్లాన్లు చేస్తున్నారు. ఒకవైపు, అమెరికాలో అక్రమ వలసదారుల్ని బహిష్కరిస్తున్న ట్రంప్.. ఇప్పుడు తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్న వారినీ అక్రమంగా జీవిస్తున్న వారిగానే పరిగణించి.. వారిని కూడా తరిమేయడానికి కఠిన చర్యలు చేపట్టారు.

### డిపెండెంట్ వీసాలపై ఉన్నవారి పరిస్థితి

కాగా, అమెరికాలో హెచ్ 1 బీ వీసాదారుల పిల్లలు ఇప్పుడు అమెరికాను వీడాల్సిన పరిస్థితి నెలకొంది. హెచ్ 1 బీ వీసాదారుల పిల్లలు మైనర్లుగా అమెరికాకు వెళ్లి, అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసినవారు, ఇప్పుడు తిరిగి స్వదేశం తిరిగిరావాల్సిన పరిస్థితి ఉంది. తల్లిదండ్రులతో పాటు మైనర్లుగా యూఎస్ వెళ్లి, ఇప్పుడు మైనారిటీ తీరి, 21వ పుట్టినరోజుకు చేరుకుంటున్న పిల్లలు దారుణమైన సందిగ్ధతను ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే, వారిని ఇకపై వారి తల్లిదండ్రులపై ఆధారపడిన వారిగా వర్గీకరించలేరు. అందువల్ల వారు యూఎస్ లో అక్రమ నివాసులగా నిర్ధారించబడుతారు.

### గ్రేస్ పీరియడ్

అయితే, యూఎస్ లో, ఇలాంటి వారు వేరే వీసా విధానానికి మారడానికి రెండు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ఉంటుంది. అయితే, ఇప్పుడు ట్రంప్ కొత్త విధానాలు, కొనసాగుతున్న కోర్టు కేసుల పుణ్యమా అని, ఆ గ్రేస్ పీరియడ్ నిబంధన ఇప్పుడు అమలులో ఉందా? లేదా? అనే సందిగత నెలకొని ఉంది. దీనిపై ఎవరూ స్పష్టత ఇవ్వడం లేదు.

### భారతీయుల్లో ఆందోళన

ఈ పరిస్థితుల్లో, చాలా మంది భారతీయ యువత తమ అనిశ్చిత భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. మరోవైపు, వారి తల్లిదండ్రులు గ్రీన్ కార్డ్ పొందడం కోసం 12 నుండి 100 సంవత్సరాల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### కోర్టు కేసుల్లో ఈ నిబంధనను తొలగించే అవకాశం

హెచ్ 1-బి వీసాదారులైన తల్లిదండ్రులపై ఆధారపడి.. మైనర్లుగా అమెరికాకు వలస వెళ్లిన కొందరికి ఇప్పుడు 21 ఏళ్లు నిండబోతున్నాయి. అయితే, వీళ్లంతా ఇప్పుడు మేజర్లు అయ్యారనీ.. వాళ్ల తల్లిదండ్రులపై ఆధారపడాల్సిన అవసరం లేదనీ.. వారికి, పౌరసత్వం లేదు గనుక దేశం విడిచి వెళ్లిపోవాలని అంటున్నారు. హెచ్ -4 వీసాదారులైన వీళ్లను ఇకపై ఎన్నారై తల్లిదండ్రులపై ఆధారపడిన వారిగా పరిగణించలేమని చెబుతున్నారు. అయి-ంతే, ఇప్పటి వరకు ఉన్న అమెరికా విధానంలో.. 'ఏజింగ్' తర్వాత.. అంటే, మైనారిటీ దాటి 21 ఏళ్లు వచ్చిన తర్వాత.. పౌరసత్వం కోసం కొత్త వీసా హోదాను ఎంచుకోవడానికి వారికి రెండు సంవత్సరాల సమయం ఉండేది%
% కానీ, ఇటీవలి ట్రంప్ వచ్చిన తర్వాత మార్చిన కొత్త ఇమ్మిగ్రేషన్ నియమాల వల్ల.. కోర్టు కేసుల్లో ఈ నిబంధనను తొలగించే అవకాశం ఉండటంతో వీళ్లలో ఆందోళన పెరిగింది.

### తల్లిదండ్రులు అమెరికా పౌరులు.. పిల్లలు బయటివారు

ఊహ వచ్చినప్పటి నుండీ అమెరికాలోనే పెరిగి, పెద్దై.. చదువు, ఫ్రెండ్స్, కెరీర్.. అంతా అమెరికాలోనే అనుకున్న వీళ్లకు ఇప్పుడు తమ భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. తమకు అంతగా పరిచయం లేని దేశమైన భారతదేశానికి 'సెల్ఫ్ డిపోర్టేషన్' కావాల్సి ఉంది.

అక్రమ వలసదారుల్ని బలవంతంగా మిలటరీ విమానాలు పెట్టి, తరిమేస్తుంటే.. వీళ్ల విషయంలో.. తమంతట తామే తమ స్వదేశమైన భారతదేశాలనికి రావాల్సి ఉంది. ఒక వేళ, భారత్ రాకపోతే.. ఎన్నాళ్లు ఉన్నా.. అమెరికాలో 'బయటి వ్యక్తులు'గానే జీవించాల్సి ఉంటుంది. అంటే, తమ తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాగా.. తాము మాత్రం బయటివారిగా బతకాలి.




### కొత్త దరఖాస్తుదారులకు వర్కింగ్ వీసా నిరోధించే ప్రయత్నం

మార్చి 2023 నాటి డేటా ప్రకారం, ఇలాంటి భారతీయ యువత దాదాపు 1.34 లక్షల మంది ఉన్నారు. వీరంతా వారి కుటుంబాలు గ్రీన్ కార్డులు పొందే ముందు.. వారు డిపెండెంట్ వీసా హోదా నుండి అనర్హులుగా మారతారు. అంటే, 21 ఏళ్లు దాటిన ఇలాంటి వారు తమ తల్లిదండ్రులను వదిలి.. భారతదేశం వచ్చి బతకాల్సిందే. డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ హుడ్ అరైవల్-%ణూజాజా% కింద కొత్త దరఖాస్తుదారులకు వర్కింగ్ వీసా నిరోధించే విధంగా.. ఇటీవల టెక్సాస్లో కోర్టు ఇచ్చిన తీర్పుతో మరింత గందరగోళం ఏర్పడింది. %ణూజాజా% ప్రకారం.. 21 ఏళ్లు నిండిన తర్వాత, వారి తల్లిదండ్రులపై ఆధారపడిన డిపెండెంట్ వీసా రద్దు అవుతుంది. దీనితో, వీళ్లు బహిష్కరణ ఎదుర్కోవాల్సి వస్తుంది.


### డిపెండెంట్ వీసా ముగిస్తే విద్యను కొనసాగించడానికి F-1 విద్యార్థి వీసా

ఇక, ఇప్పటికే, కొందరు తల్లిదండ్రులు దశాబ్దాల నుండి శతాబ్దాల వరకూ.. గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, దాని కోసం వేచి చూస్తున్నారు. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అటు తల్లిదండ్రులు.. ఇటు వారి డిపెండెంట్లు కూడా ఏం చేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారు. రెండుమూడేళ్ల వయస్సు నుండి అమెరికాలో నివసిస్తున్న వ్యక్తికి.. తన డిపెండెంట్ వీసా ముగిస్తే.. తన విద్యను కొనసాగించడానికి వీసాను %ఖీ%-1 విద్యార్థి వీసాగా మార్చుకోవడానికి అర్హత ఉంటుంది. అయినప్పటికీ.. ఈ ప్రక్రియ సవాళ్లతో కూడుకున్నది. దీని వల్ల, చిన్నప్పటి నుండీ తల్లిదండ్రులతో అక్కడే నివశిస్తున్న వ్యక్తి.. ఇకపై అంతర్జాతీయ విద్యార్థిగా పరిగణించబడతారు.



### విదేశీ విద్యార్థులుగా విద్యను అభ్యసిస్తుంటే రూ. 39 లక్షల ఫీజు

దీనితో అమెరికా ప్రభుత్వం ఇచ్చే ట్యూషన్ ఫీజులు, ఫెడర్ ఆర్థిక సహాయం, స్కాలర్షిప్లకు వీళ్లు అనర్హులుగా మారతారు. అంతే కాకుండా, ఇలాంటి వారి కుటుంబాలపై ఈ పరిస్థితి భారీ ఆర్థిక భారాన్ని మోపుతుంది. ఇప్పటికే, ఇలాంటి వారిలో చాలా మంది అమెరికాలోని అధిక జీవన వ్యయంతో ఇబ్బంది పడుతున్నారు. వీళ్లు ఇప్పుడు ట్యూషన్ చెల్లించలేరు. అలాగే, తమను తాము పోషించుకోడానికి క్యాంపస్ బయట పని చేయలేరు కూడా. ఎందుకంటే, ట్రంప్ తాజా విధానాలు.. విద్యార్థులకు పనిచేసే వెసులుబాటులను తొలగించాయి. సో ఇలాంటి యువత తాము చేయని తప్పుకు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో.. పౌరసత్వం ఉన్న యువత కాలేజ్ ఫీజు సుమారు రూ. 8 లక్షలు చెల్లిస్తుంటే.. వీళ్లు ఏకంగా రూ. 39 లక్షల వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.




### కొత్త గందరగోళం..

డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ హుడ్ అరైవల్ (%ణూజాజా%) కింద కొత్త దరఖాస్తుదారులకు వర్క్ పర్మిట్లను ఇవ్వకుండా నిలిపివేస్తూ ఇటీవల టెక్సాస్ కోర్టు ఇచ్చిన తీర్పు గందరగోళాన్ని మరింత పెంచింది. 21 ఏళ్లు నిండిన తర్వాత తమ డిపెండెంట్ స్టేటస్ను కోల్పోయే పిల్లలతో సహా, డాక్యుమెంట్లు లేని వలసదారులకు బహిష్కరణ నుండి తాత్కాలికంగా రెండేళ్ల రక్షణను ఈ డీఏసీఏ అందిస్తుంది. దానిని వారు పునరుద్ధరించుకునే అవకాశం కూడా ఉండేది.

### సుమారు 1.3 లక్షల మంది..

ఇప్పుడు వారి ముందు రెండే ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి తిరిగి స్వదేశానికి తిరిగిరావడం. కానీ, వారు చిన్నప్పటి నుంచి అమెరికాలోనే ఉన్నవారు కావడంతో, ఇక్కడ వారు సెటిల్ కావడం, అడ్జస్ట్ కావడం కష్టం. మరో ఆప్షన్ అమెరికాలోనే 'ఏదో విధంగా' కొనసాగడం. మార్చి 2023 నాటి డేటా ప్రకారం, అమెరికాలో ఇండియా నుంచి వెళ్లిన తల్లిదండ్రులు గ్రీన్ కార్డ్ కోసం వేచి చూస్తుండగా, డిపెండెంట్ వీసా స్థితి నుంచి బయటకు వచ్చే భారతీయ



సూర్య స్పోర్ట్స్

సూర్య
హైదరాబాద్
ఆదివారం
9 మార్చి 2025



## ముంబై ఇండియన్స్ ను టెన్షన్ పెడుతున్న బుమ్రా




టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా కాంపిటేటివ్ క్రికెట్ లోకి తిరిగి రావడానికి ఇంకా సమయం పట్టేలా ఉంది. త్వరలో ప్రారంభమయ్యే ఐపీఎల్లో అతను ఆరంభ మ్యాచ్లకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో వెన్ను గాయం బారిన పడిన అతను ఇంగ్లాండ్తో సిరీస్కు, చాంపియన్స్ ట్రోఫీకి దూరమైన విషయం తెలిసిందే.

ప్రస్తుతం బుమ్రా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో పునరావసం పొందుతున్నాడు.

మరో రెండు వారాల్లో ఐపీఎల్ ప్రారంభంకానుండగా.. బుమ్రా ఇంకా కోలుకోకపోవడం ముంబై ఇండియన్స్ను టెన్షన్ పెడుతున్నది. ఆరంభ మ్యాచ్లో అతని సేవలను కోల్పోనున్నట్టు తెలుస్తోంది. 'బుమ్రా మెడికల్ రిపోర్ట్స్ బాగున్నాయి. అతను బౌలింగ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే, ఐపీఎల్ ఆరంభంలో అతను బౌలింగ్ చేసే అవకాశం లేదు. ఏప్రిల్ మొదటి వారంలో బుమ్రా కాంపిటేటివ్ క్రికెట్లోకి తిరిగి రావచ్చు. మెడికల్ టీమ్ అతని పని భారాన్ని పెంచుతోంది. కొన్ని రోజులు అతను ఎలాంటి అసౌకర్యంగా లేకుండా బౌలింగ్ చేయగలిగితేనే వైద్య బృందం అతనికి క్లియరెన్స్ ఇస్తుంది.' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

బీసీసీఐ వర్గాల ప్రకారం బుమ్రా ఇంకా పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయడం ప్రారంభించలేదని అర్థమవుతుంది. ఐపీఎల్లో వారం లేదా రెండు వారాల అతను కోల్పోవచ్చు. అదే జరిగితే ముంబై తొలి మూడు లేదా నాలుగు మ్యాచ్లకు దూరమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ మొదటి వారంలో అతను ముంబై క్యాంప్లో చేరనున్నట్టు తెలుస్తోంది.

# నేడు 'ఛాంపియన్స్' ఫైనల్ సమరం..

### భారత్, కివీస్ మధ్య జరగనున్న . తుదిపోరు
### విజయం సాధించి లెక్క సరిచేయాలని చూస్తోన్న భారత్



ఛాంపియన్స్ ట్రోఫీ ముగింపునకు చేరుకుంది. టీమ్ ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో విజేత ఎవరో తేలనుంది. టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి భారత్ ఫైనల్ చేరుకుంది. మరోవైపు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి న్యూజిలాండ్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఇంతకు ముందు గ్రూప్ దశలో న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో 44 పరుగుల తేడాతో టీమ్ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 249 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం సెమీస్లో 49.3 ఓవర్లకు 264 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌటైంది. టీమిండియా 48.1 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 267 పరుగులు చేసి ఆసీస్ మీద విజయం సాధించి... ఫైనల్కు దూసుకుపోయింది.

**టీమిండియా కొత్త వ్యూహం**

భారత్ గ్రూప్ దశలో కివీస్పై విభిన్నమైన బౌలింగ్ ప్లాన్తో బరిలోకి దిగి విజయం సాధించింది. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ప్రత్యర్థి మీద బౌలింగ్ అటాక్ చేసింది. న్యూజిలాండ్, సెమీస్ (ఆస్ట్రేలియాతో) మ్యాచుల్లో ఇద్దరు పేసర్లు, నలుగురు స్పిన్నర్లతో వ్యూహరచన మార్చింది. కివీస్తో మ్యాచ్కు ముందు వరకు క్రికెట్ విశ్లేషకులు ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తమ ప్లానింగ్ పక్కా హిట్ అని నమ్మిన రోహిత్ అండ్ టీమ్.. రెండు మ్యాచుల్లోనూ అదే ఆచరణలో పెట్టి అదరగొట్టింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్లోనూ నలుగురు స్పిన్నర్ల వ్యూహమే అనుసరించనుంది.

**భారత్ దారిలో కివీస్?**

ఫైనల్ మ్యాచ్లో కివీస్ కూడా ఆసీస్ మాదిరే భారత్ వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే చర్చ జరుగుతోంది. తుది పోరు కోసం న్యూజిలాండ్ కూడా నలుగురు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జట్టులో ఫుల్ టైమ్ స్పిన్నర్లుగా శాంట్నర్, బ్రేస్వెల్ మాత్రమే ఉన్నారు. రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ ఉన్నా వాళ్లు పార్ట్ టైమర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మార్క్ చాప్మన్ను తీసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత్కు కాస్త ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇటీవల కాలంలో మన బ్యాటర్లు స్పిన్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. అయితే పిచ్ బట్టి తుది నిర్ణయం ఉంటుంది.

**'పేస్' చేయగలమా!**

గాయం తర్వాత టీం లోకి వచ్చిన షమీ ఇంకా పూర్తి రిథమ్లో కనిపించడం లేదు. ఇప్పటికీ మైదానంలో అప్పుడప్పుడు కాస్త ఇబ్బందిగానే కదులుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు 8 వికెట్లు తీసినా తన స్థాయి బౌలింగ్ ప్రదర్శన ఇంకా రాలేదు. హార్దిక్ పాండ్య ఒక మ్యాచులోనే తన బౌలింగ్తో ఆకట్టుకున్నాడు. దానికితోడు వరుసగా చిన్నపాటి గాయాలపాలవుతున్నాడు. నలుగురు స్పిన్నర్ల కాంబినేషన్లో వెళ్లాల్సి వస్తే ఈ ఇద్దరూ పేస్ భారాన్నిమోయాలి. అంటే ఇద్దరూ తమ బెస్ట్ బయటకు తీసుకురావాలి.

**తిప్పితేనే తిప్పలు తప్పేది!**

న్యూజిలాండ్తో జరిగిన లీగ్ మ్యాచ్లో స్పిన్నర్లు బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టారు. వరుణ్ చక్రవర్తి 5 వికెట్ల ఫీట్ కూడా సాధించాడు. కానీ సెమీస్లో స్పిన్నర్లు ఆ స్థాయిలో రాణించలేదు. పిచ్ సహకారం కూడా ఓ కారణమైనా.. ప్రభావం అయితే పెద్దగా కనిపించలేదు. ఫైనల్లో టీమ్ఇండియా గెలవాలంటే స్పిన్నర్లు మరోసారి మాయ చేయక తప్పదు. మంచి ఫామ్లో కనిపిస్తున్న కివీస్ సెంచరీ వీరులు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ను వేగంగా చుట్టేయాలి. లేదంటే వాళ్ల బ్యాటింగ్ బీభత్సం రెండో సెమీస్లో ఇప్పటికే మనం చూశాం కూడా.

**రో–కో ఏం చేస్తారు?**

రోహిత్ శర్మ రిథమ్లోనే కనిపిస్తున్నాడు కానీ ఓ మోస్తారు ఇన్నింగ్స్ కూడా అతని నుంచి రావడం లేదు. టోర్నీలో నాలుగు మ్యాచుల్లో అతని హయ్యెస్ట్ స్కోరు 41 అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాకీ పడ్డ ఆ భారీ ఇన్నింగ్స్ ఫైనల్ అయితే టీమ్ ఇండియాకు కప్ గ్యారెంటీ. అలాగే ఈ టోర్నీ తర్వాత వన్డేలకు రిటైర్మెంట్ ఇస్తాడనే వార్తలు వినవస్తున్న వేళ ఘనమైన ముగింపు రావాలి అని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరిక. ఇక విరాట్ ఫామ్లోకి వచ్చేశాడు. పిచ్ల ప్రభావమో ఏమో.. మునపటి వేగం కనిపించడం లేదు. మోటివేషన్ బలంగా ఉంటే విరాట్ విశ్వరూపం మనం చూడొచ్చు అని గత అనుభవాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్కు మించిన మోటివేషన్ ఏముంటుంది. కాబట్టి కోహ్లీ నుంచి ఆ ఫాస్ట్ ఇన్నింగ్స్ ఇదే అవ్వాలి.

ఇక శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ బ్యాటింగ్లో మంచి టచ్లో ఉన్నారు. 2000లో కెన్యా వేదికగా నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్లో టీమిండియాను కివీస్ ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మళ్లీ 25 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఆ ప్రతీకారం ఎలానూ ఉంటుంది. కాబట్టి ఈ ఫైనల్ చాలా లెక్కలు తేల్చాల్సి ఉంది.

## ఫైనల్ మ్యాచ్ కు కోహ్లీ దూరం ?




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం అంటే రేపే ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ ఫైనల్స్ లో భాగంగా%ూ% టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ జట్లు తలపడబోతున్నాయి. ఈ మేరకు షెడ్యూల్ కూడా ఖరారు అయింది. అయితే%ూ% ఫైనల్ మ్యాచ్ కు కొన్ని గంటల సమయం మాత్రమే ఉన్న తరుణంలో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీకి గాయం అయిందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఫైనల్ జరుగనున్న తరుణంలో%ూ% టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇవాళ ఉదయం నుంచి ప్రాక్టీస్ చేస్తున్నాడట.

అయితే%ూ% ఈ తరుణంలోనే%ూ% టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీకు గాయం అయిందని చెబుతున్నారు. నెట్ బౌలర్ వేసిన బంతికి విరాట్ కోహ్లీకి గాయం అయిందట. ఆ బౌలర్ వేసిన బంతి విరాట్ కోహ్లీ మోకాలికి తాకిందట. దీంతో%ూ% కోహ్లీ కుప్పకూలాడని చెబుతున్నారు. ఈ తరుణంలోనే%ూ% ప్రథమ చికిత్స అందించి.. బ్యాండేజీ వేశారట. ప్రస్తుతం విరాట్ కోహ్లీ నడువగలుగుతున్నాడని చెబుతున్నారు. రేపటి మ్యాచ్ కూడా ఆడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. కానీ టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీకు గాయం అయిందనే విషయం తెలియగానే.. ఫ్యాన్స్ అందరూ ఆందోళన చెందుతున్నారు.టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ కోలుకుని ఫైనల్ మ్యాచ్ ఆడి..టీమిండియాను గెలిపించాలని పూజలు చేస్తున్నారు అభిమానులు. కోహ్లీ ఆడితే%ూ% ఫైనల్స్ గెలుస్తామని మరికొందరు అంటున్నారు. అయితే.. విరాట్ కోహ్లీ గాయం కారణంగా%ూ% ఫైనల్ మ్యాచ్ ఆడకపోతే%ూ% మరో ఆటగాడు జట్టులోకి వస్తాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ కు ఫైనల్ మ్యాచ్ లో అవకాశం వస్తుంది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో ఒక్క మ్యాచ్ ఆడలేదు రిషబ్ పంత్. దుబాయ్ పిచ్ పై ఆడిన అనుభవం కూడా రిషబ్ పంత్ కు లేదు. అంటే%ూ%. గాయం కారణంగా టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ దూరం అయితే%ూ% టీమిండియా గెలవడం కష్టమేనని అంటున్నారు.

ఇది ఇలా ఉండగా%ూ% ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో భాగంగా మార్చి 9 అంటే ఆది వారం రోజున జరిగే.. టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ రేపు మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభంకానుంది. మధ్యాహ్నం 2 గంటలకు టాస్ ప్రక్రియ ఉంటుంది. జియో హాట్ స్టార్ లో టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉచితంగానే చూడవచ్చు. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 లో కూడా వీక్షించవచ్చును.

## టీమిండియా ఓడిపోవాలని కుట్రలు






ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కీ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ టోర్నీలో ఇక మిగిలింది ఒకే ఒక్క మ్యాచ్. మార్చ్ 9 ఆదివారం రోజున భారత్ %-% న్యూజిలాండ్ జట్ల మధ్య ఫైనల్ జరగాల్సి ఉంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీకి ఆతిథ్యం ఇస్తుంది పాకిస్తానే అయినా.. భారత్ మాత్రం తమ మ్యాచ్ లు అన్నింటిని దుబాయ్ వేదికగా ఆడుతుంది. ఈ మ్యాచ్ కోసం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది.అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైనప్పటినుండి ఈ టోర్నీలో పాల్గొన్న ఇతర జట్లు టీమిండియాపై ఏడుస్తూనే ఉన్నాయి. ఒక్క ఆఫ్ఘనిస్తాన్ జట్టు మినహా.. ఈ టోర్నీలో పాల్గొన్న ఇతర జెట్లన్నీ.. భారత్ తన మ్యాచ్లు అన్నింటినీ దుబాయ్ వేదికగానే ఆడుతూ ఉండడం వల్ల ఆ జట్టుకు మిగతా జట్లకంటే అదనపు ప్రయోజనం కలుగుతుందని భారత జట్టుపై ఏడుస్తూనే ఉన్నాయి. అయితే ఒకరి బాగు కోసం ఆలోచిస్తే అది మనకు మంచే జరుగుతుంది.. అదే ఒకరికి చెడు జరగాలని తలచితే.. మనకు కూడా అదే జరుగుతుందని పెద్దలు అంటుంటారు.

ఈర్ష, అసూయతో కుట్ర పన్నితే ఫలితం అనుభవించక తప్పదని పెద్దలు హెచ్చరిస్తుంటారు. ఇప్పుడు ఈ టోర్నీలో పాల్గొన్న ఇతర జట్లు భారత జట్టుపై ఈర్ష, అసూయతో.. భారత జట్టుపై చేస్తున్న వ్యాఖ్యల పట్ల.. ఈ వ్యాఖ్యలు ఇతర జట్లకు సూట్ అవుతాయని అంటున్నారు భారత క్రీడాభిమానులు. భారత జట్టు ఈ టోర్నీలో ఒకే గ్రౌండ్లో ఆడడం వల్ల ప్రయాణ భారం లేకపోవడం, పిచ్ తో పాటు కండిషన్స్ కి ఈజీగా అలవాటు పడడం టీమిండియాకు అనుకూలం అంటూ భారత జట్టుపై విమర్శలు చేస్తున్నారు ఇతర జట్టులో ప్లేయర్స్.

అయితే ఈ వ్యాఖ్యలు సరికాదని అభిప్రాయపడుతున్నారు భరతమాజీ ఆటగాళ్లు, క్రీడాభిమానులు. తమ జట్టు పాకిస్తాన్ కి వెళ్లకుండా దుబాయ్ లోనే ఆడుతుందని ముందే నిర్ణయించారని, ఒకవేళ ఏదైనా దేశం భారత మ్యాచ్ లు, వేదికల గురించి అభ్యంతరం వ్యక్తం చేయాలని అనుకుంటే ముందే చేయాల్సింది, కానీ అంతా అయిపోయి ఇప్పుడు ఫైనల్ కీ చేరుకున్నాక కాంట్రవర్సీ క్రియేట్ చేయడం సరైనది కాదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒక్క ఆఫ్ఘనిస్తాన్ జట్టు తప్ప మిగతా జెట్లన్నీ టీమ్ ఇండియాకి వ్యతిరేకంగా వ్యాఖ్యానిస్తున్న నేపథ్యంలో.. ఇందుకు సంబంధించిన మేమ్స్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజెన్లు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్లో టైటిల్ గెలిచిన విజేతకు భారీగా డబ్బులు వచ్చి పడతాయి. ఈ టోర్నీలోని ఫైనల్ విజేత, రన్నరప్ జట్టుకు మొత్తం ప్రైజ్ మనీ రూ. 29.23 కోట్లు. అయితే ఇందులో గెలిచిన జట్టుకు 19.49 కోట్లు, ఓడిన జట్టుకు దాదాపు 9.74 కోట్లు.

ఇలా గెలిచిన, ఓడిన జట్ల మధ్య దాదాపు 10 కోట్ల అంతర్యం ఉంటుంది. ఇక ఇప్పటివరకు జరిగిన ఈ టోర్నీ మొత్తంలో భారత జట్టు ప్రదర్శనను పరిశీలిస్తే ఫైనల్ లో గెలుపు ఖాయం. అలాగే దుబాయిలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత జట్టుకు మంచి రికార్డు కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఫైనల్ లో న్యూజిలాండ్ పై భారత జట్టు విజయం సాధించడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు క్రీడాభిమానులు.

## ఆసియా చాంపియన్గా భారత్..
### ఐదోసారి ఆసియా కబడ్డీ చాంపియన్ షిప్ కైవసం

ఆసియాలో భారత మహిళల కబడ్డీ జట్టుకు ఎదురులేకుండా పోయింది. ఐదో సారి ఆసియా చాంపియన్గా నిలిచింది. ఏసియన్ కబడ్డీ చాంపియన్ షిప్ ను కైవసం చేసుకుంది. ఇరాన్లోని టెహ్రాన్లో శనివారం జరిగిన ఫైనల్లో ఆతిథ్య ఇరాన్ ను భారత జట్టు చిత్తు చేసింది. 32-25 తేడాతో విజయం సాధించింది. భారత్కు విజయం అంత తేలికగా దక్కలేదు. ఇరాన్ నుంచి గట్టిపోటీనే ఎదుర్కొంది. ప్రత్యర్థి బలమైన డిఫెన్స్ తో ఇబ్బందిపెట్టింది. కానీ, భారత్ ఆల్రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటింది. వరుసగా రెండోసారి, మొత్తంగా ఐదోసారి విజేతగా నిలిచింది. ఆరు ఎడిషన్లలో భారత్ ఐదుసార్లు టైటిల్ గెలవడం విశేషం. ఇంతకంటే ముందు 2005, 2007, 2008, 2017 ఎడిషన్లలో టైటిల్ సాధించింది. అలాగే, ప్రస్తుత టోర్నీని ఒక్క మ్యాచ్లోనూ ఓడకుండా అజేయంగా ముగించడం మరో విశేషం. గ్రూపు దశలో బంగ్లాదేశ్, థాయిలాండ్, మలేసియాలపై నెగ్గగా.. సెమీస్లో నేపాల్ పై భారీ విజయం నమోదు చేసింది.



సూర్య
హైదరాబాద్
ఆదివారం
9 మార్చి 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# పవర్ ఫుల్ అవతార్‌లో సోనాక్షి సిన్హా



సూపర్ నేచురల్ థ్రిల్లర్ జటాధార మూవీతో హీరోయిన్ సోనాక్షిసిన్హా తెలుగు లోకి పరిచయం అవుతున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌ను రివిల్ చేశారు మేకర్స్. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ లో యాక్షన్, మిస్టరీతో కూడిన పవర్ ఫుల్ అవతార్‌లో కనిపించనున్నారు. హీరామండిలో ఆమె పవర్ ఫుల్ పాత్ర తర్వాత, సోనాక్షి పౌరాణికాలు, యాక్షన్, అతీంద్రియ అంశాలను బ్లెండ్ చేసే పాన్-ఇండియా చిత్రం జటాధారతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. జటాధార ప్రయాణం ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ ముహూర్త వేడుకతో ప్రారంభమైంది, దీనికి పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. ఇప్పుడు, టీం మౌంట్ అబూ అడవుల్లోకి వెళుతోంది, అక్కడ మౌకా స్టూడియోస్‌లో సినిమా ఆధ్యాత్మిక ప్రపంచాన్ని జీవం పోయడానికి ఒక అద్భుతమైన అడవి సెట్ నిర్మించింది. ఈ చిత్రం స్కేల్, ఎపిక్ జర్నీ హై-ఆక్టేన్ యాక్షన్‌లో విజువల్ అద్భుతమైన అనుభవాన్ని హామీ ఇస్తుంది. సుధీర్ బాబు లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహించగా, జీ స్టూడియోస్ ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, అరుణ అగర్వాల్, శివిన్ నారంగ్ నిర్మించారు.

## డిలైట్ ఫుల్ రోలర్ కోస్టర్ రైడ్ ట్రైలర్ 'కిస్ కిస్ కిస్సిక్'



మోస్ట్ ఎవైటెడ్ హోల్‌సమ్ హిందీ ఎంటర్‌టైనర్ 'పింటుకి పప్పీ' దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించనుంది. మార్చి 21న, ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో కిస్ కిస్ కిస్సిక్ టైటిల్ తో విడుదల కానుంది. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ వున్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్ లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ప్రేక్షకులకు హిలేరియస్ రోలర్ కోస్టర్ రైడ్ కు హామీ ఇస్తుంది. పింటు ఒక వింత సమస్య వుంటుంది – అతను ముద్దు పెట్టుకునే ప్రతి మ్మాయి చివరికి వేరొకరిని వివాహం చేసుకుంటుంది! అతను ఒక ధైర్యవంతురాలైన యువతిని కలిసినప్పుడు అతని జీవితం ఒక మలుపు తిరుగుతుంది, ట్రైలర్ ఫన్నీ, రొమాంటిక్ ,యాక్షన్-ప్యాక్డ్ ఎలిమెంట్స్ తో కట్టిపడేసింది. శివ్ హరే దర్శకత్వం వహించిన కిస్ కిస్ కిసిక్ లో శుశాంత్, జాన్య జోషి, వీధి వంటి కొత్త ప్రతిభను పరిచయం చేయగా, విజయ్ రాజ్, మురళీ శర్మ వంటి అనుభవజ్ఞులైన నటులు ఈ ప్రాజెక్టుకు తమ నైపుణ్యాన్ని అందించారు.

## ఆలోచింపజేసే రేపటి స్పృహ "కీప్ ది ఫైర్ అలైవ్"




లైంగిక వేధింపులపై విప్లవాత్మకమైన వినూత్నమైన ప్రయత్నమే "కీప్ ది ఫైర్ అలైవ్". ఇది 1 నిముషం 25 సెకండ్ల షార్ట్ ఫిల్మ్ మాత్రమే కాదు అందరిని ఆలోచింప జేసే అద్భుతమైన దృశ్య కావ్యం. యదార్థసంఘటనలపై స్పృహ కల్పించి, రేపటి తరాన్ని మేలుకొల్పే సారాంశం. ఈ ప్రేక్షక సమాజం తనవైపు చూసి ఆలోచించే కంటెంట్ ఉంది కాబట్టే బ్యూటిఫుల్ హీరోయిన్ సంయుక్తను ఈ షార్ట్ ఫిల్మ్ ఆకర్షించింది. అందుకే కె ప్రఫుల్ చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ షార్ట్ ఫిల్మ్ ను సంయుక్త ప్రెజెంట్ చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సంద ర్భంగా రచయిత దర్శకుడు కే ప్రఫుల్ చంద్ర మాట్లాడుతూ.. నిత్యం మన చుట్టూ జరిగే చాలా విషయాలు మన కోపానికి కారణం అవుతాయి. వాటిలో లైంగిక వేధింపులకు సంబంధించిన విషయాలు బాధతో పాటు కోపాన్ని కలిగిస్తాయి. వాటిని అధిగమించాలంటే కఠినమైన చట్టాలు తీసుకొస్తే సరిపోతుందా అంటే కచ్చితంగా కాదు. వీటి కన్నా స్పృహ అత్యంత ముఖ్యమైనది. మనందరం మనుషులం. ఎవరితో ఎలా ప్రవర్తించాలో మనకు తెలుసు. కానీ మారుతున్న కాలంతో పాటు మనం కొన్ని విలువలు మర్చిపోయాము.

## త్రీ రోజెస్ సీజన్ 2 అనౌన్స్ మెంట్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 అనౌన్స్ మెంట్ వీడియో ఈ రోజు వుమెన్స్ డే సందర్భంగా రిలీజ్ చేశారు. త్రీ రోజెస్ సీజన్2 అనౌన్స్‌మెంట్ వీడియో ఎలా ఉందో చూస్తే%ా%' హర్ష, ఈషా రెబ్బా ఓ రెస్టారెంట్ లో భోజనం చేస్తూ మాట్లాడుకుంటుంటారు. మిగిలిన 2 రోజెస్ గురించి హర్ష అడగగా.. ఇందు కు పెళ్లయ్యిందని, జాను కబీర్ తో టూర్స్ అంటూ తిరుగుతోందని ఈషా చెబుతుంది. నువ్వు సింగిల్ గా ఉన్నావు కదా అని హర్ష అడగగా..సింగిల్ కాదు ఇప్పుడు కూడా ఇద్దరున్నారు.



# మహిళా దినోత్సవం సందర్భంగా మెగా మదర్ ముచ్చట్లు



మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, అంజనమ్మ, మెగా సిస్టర్స్ విజయ దుర్గా, మాధవి ముచ్చట్లు పెట్టారు. మెగా బంధాన్ని, మహిళా సాధికారితను చాటి చెప్పేలా చిరంజీవి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో అంజనమ్మ తన పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు. పిల్లల్ని క్రమశిక్షణతో పెంచిన తీరు, ఉమ్మడి కుటుంబ విలువల్ని పంచడం గురించి అంజనమ్మ ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఇక అంజనమ్మ గురించి మెగా సిస్టర్స్ విజయ దుర్గ, మాధవి చెప్పిన విషయాలు, ఉమెన్స్ డే సందర్భంగా మెగా మహిళా కుటుంబం చెప్పిన ఆసక్తికర సంగతులు ఏంటో చూద్దాం. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. 'ఉమ్మడి కుటుంబం, ప్రేమ, ఆప్యాయత, ఈ విలువలు అన్నీ కూడా తమకు అమ్మా నాన్నల నుంచే సంక్రమించాయి. మా నాన్నకు చాలీ చాలని జీతం వచ్చినా కూడా.. ఆ డబ్బుతోనే మా ఫ్యామిలీని పోషిం చారు. అమ్మ సైడ్ ఫ్యామిలీని కూడా చూసుకున్నారు. అమ్మ సైతం మా నాన్న ఫ్యామిలీని ఎంతో చక్కగా చూసుకునేవారు. అలా అప్పటి నుంచే మాకు ఉమ్మడి కుటుంబం, బంధాలు, ఆప్యాయతలు, ప్రేమలు అనేవి తెలిసి వచ్చాయి. అందుకే మేం ఇప్పటికీ కలిసి కట్టుగా ఉంటాం. మేం ప్రేమ, ఆప్యాయతలు, బంధాల విషయంలో అందరి కంటే ధనికులం. ఒక్కో సారి డబ్బు అన్ని సమస్యల్ని తీర్చలేకపోవచ్చు. కానీ ఓ భుజం తోడుగా ఉంటే వచ్చే ధైర్యం, భరోసా వేరేలా ఉంటుంది. మా కుటుంబంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా.. మిగిలిన వారంతా వచ్చి కాపాడుకుంటాం. ఎప్పుడూ అందరూ కలిసి మెలిసి ఉం డాలి, ప్రేమతో ఉండాలి అనే మా అమ్మ చిన్నతనం నుంచి నేర్పారు. మా అమ్మ చుట్టూ ఎప్పుడూ ఓ పాజిటివిటీ ఉంటుంది. ఎవరికైనా సరే మా ఫ్యామిలీలో ఏ కష్టం వచ్చినా, కాస్త బాధల్లో ఉన్నా కూడా అమ్మే అందరికీ ధైర్యాన్ని ఇస్తారు. అందరికీ నైతికంగా భరోసానిస్తారు. చిన్నప్పుడు నేను ఎక్కువగా అమ్మతో పాటే ఉండేవాడిని. అమ్మకు సాయంగా అన్ని పనుల్లో తోడుండే వాడిని. నాగబాబు అసలు ఇంట్లో పనులు చేసే వాడు కాదు. ఇక కళ్యాణ్ బాబు అంటే అమ్మకి కాస్త ఎక్కువ ఇష్టం. రాజకీయ నిరసనలు చేసి బాగా కష్టపడుతున్నాడు.. బిడ్డ ఇబ్బంది పడుతున్నాడు అని చెప్పి ఇంటికి వచ్చినప్పుడు రకరకాల వంట కాలు వండి పెడుతుంటారు. కళ్యాణ్‌బాబు ఎక్కడున్నాడో ఇంట్లో ఎవ్వరికీ తెలిసినా తెలియక పోయినా అమ్మకి మాత్రం తెలిసిపో తుంది. నా నిర్ణయానికి అమ్మానాన్నలు ఎంతో గౌరవాన్ని ఇస్తుండేవారు. ఏ నిర్ణయం తీసుకున్నా కాస్త జాగ్రత్తగా ఆలో చించి తీసుకో అని మాత్రమే చెప్పేవారు. అలా పిల్లలకు తల్లిదం డ్రులు స్వేచ్ఛ ఇవ్వడం చాలా ప్రధానం. మా అమ్మానాన్నలు నాపై నమ్మకం పెట్టుకున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను కూడా చాలా కష్టపడ్డాను. ఈ స్థాయికి వచ్చాను. ఈ రోజుకీ మేం ఇలా ఉన్నామంటే మా అమ్మ గారే కారణం'అని అన్నారు.

## గ్రేట్ సినిమా ఎక్స్‌పీరియన్స్ 'కోర్ట్'



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' – స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్ %ు% ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను, శ్రీకాంత్ ఓదెల, శౌర్యువ్, ఇంద్రగంటి మోహన కృష్ణ, దేవకట్టా ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ...ఇక్కడికి వచ్చిన మా డైరెక్టర్స్ కి థాంక్యూ సో మచ్. ఈ సినిమా గురించి ఒక విషయం బలంగా చెబుతున్నాను. 14న ఈ సినిమాని మీరు మిస్ అవ్వకండి. నా కెరియర్‌లో ఎప్పుడూ కూడా దయచేసి సినిమా చూడండి అని అడగలేదు. కానీ ఈ సినిమా కడుగుతున్నాను. దయచేసి ఈ సినిమా చూడండి. 14న థియేటర్ కి వెళ్ళండి. ఇలాంటి మంచి సినిమా మీరు మిస్ అవ్వకూడదని చెబుతున్నాను. మాకేదో సక్సెస్ రావాలని కాదు. తెలుగు ప్రేక్షకులు ఇలాంటి మంచి సినిమాని మిస్ కాకూడదని చెబుతున్నాను. మీ అందరిని బ్రతిమాలుతున్నాను. ఫ్యామిలీతో కలిసి సినిమాకి వెళ్ళండి. గొప్ప సినిమా చూశారానే ఫీలింగ్ తో వస్తారు. ఒకవవేళ 14న కోర్ట్ సినిమాకి వెళ్లి నేను చెప్పిన అంచనాలని మ్యాచ్ కాలేదని అనిపిస్తే...ఇంకో రెండు నెలల్లో రిలీజ్ అవుతున్న నా హిట్ 3ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా చెప్పలేను. 14న థియేటర్‌కి వెళ్ళండి. చాలా హ్యాపీగా ఫీలౌతారు. సినిమా చూసినప్పుడు నాకు గొప్ప ఎక్స్ పీరియన్స్ కలిగింది. సినిమా చూసిన తర్వాత మీరే అందరికీ చెబుతారు. టీం అందరికీ కంగ్రాట్స్ అండ్ థాంక్ యూ. తెలుగు సినిమాకి గ్రేట్ కోర్ట్ రూమ్ డ్రామా ఇచ్చారు. మార్చి14న థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు.

## "23"లో నిజ జీవిత కథని నిజాయితీగా చెప్పాం

మల్లేశం, 8ఎ.ఎమ్. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్‌లను ప్రారంభించిన మేకర్స్ ఈరోజు టీజర్ ని లాంచ్ చేశారు. 1991 సుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం, 1997 జూబ్లీ హిల్స్ కార్ బాంబు పేలుడు.. ఈ మూడు సామూహిక హత్యల నేపథ్యంలో "23" టీజర్ గ్రిపింగ్ నెరేటివ్‌ని ప్రజెంట్ చేసింది. ఇది న్యాయం కోసం పోరాటం, విషాదాల యొక్క భావోద్వేగ, సామా జిక ప్రభావం, చరిత్రను రూపొందించిన హింస యొక్క కఠినమైన వాస్తవా లను అన్వేషిస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ.. మంచి యాక్టర్స్ దొరకడం ఒక అదృష్టం. నాకు మల్లేశం లో అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. ఆ యాక్టర్స్ అందరికీ మంచి బ్రేక్స్ వచ్చాయి. అనన్య, దర్శి, పుష్పలో కేశవ అందరూ చాలా మంచి సినిమాలు చేస్తున్నారు. 23 సినిమాకి కూడా అలాంటి మంచి యాక్టర్స్ దొరికారు. మలయాళీ సినిమాలకు ధీటుగా పెర్ఫామ్ చేసే యాక్టర్స్ దొరకడం నిజంగా అదృష్టం. పవన్, తన్మై సినిమా రిలీజ్ కాకుండా ఎడిట్ లో చూసే చాలా బిజీ అయ్యారు. ఝాన్సీ కాంట్రిబ్యూషన్‌ని మర్చిపోలేను. మల్లేశం కూడా మంచి పాత్ర చేశారు. ఇం దులో కూడా చాలా బరువైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో తేజాది చాలా డిఫరెంట్ రోల్. చాలా చక్కగా పెర్ఫార్మ్ చేశాడు. టీజర్‌లో చూపించినట్లుగా వీళ్ళ క్రైమ్ తో చనిపోయిన వారు 23 మంది. అందుకే ఈ సినిమాకి ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమా హ్యూమన్ రైట్స్ వైపు వుంటుంది. న్యాయం దొరకని వారి తరపున వుంటుంది. తప్పుని తప్పని తెలుసుకోవడం ఈ సినిమా ఉద్దేశం.



## 'కర్మ స్థలం' లాంటి కథ నాకూ చేయాలని ఉంది

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో బిగ్ బాస్ ఫేమ్ అర్చన(వేద), మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ క్రమంలో శుక్రవారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ ను హీరో ఆకాష్ పూరి రిలీజ్ చేశారు. ముఖ్య అతిధులుగా ఆకాష్ పూరితో పాటు మరో హీరో విజయ్ శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ..." అందరికి నమస్కారం. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది." కర్మస్థలం" అనే టైటిల్ చాలా చాలా బాగుంది. మోషన్ పోస్టర్ కూడా బాగుంది. చెప్పాలంటే నేను కూడా అమ్మవారి భక్తుడిని. ఇలా అమ్మవారి గురించి సినిమా రావడం సువర్ ఎక్సైటింగ్. ఈ మధ్య హనుమాన్, కార్తికేయ,కాంతారా ఇలాంటి సినిమాలని ఆడియన్స్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. బాగున్న సినిమాలను మన తెలుగు ఆడియన్స్ ఎపుడు ముందుండి ముందుకి తీసుకెళ్తారు. ఈ సినిమాని ని కూడా ముందుకు తీసుకెళ్తారు. ప్రొడ్యూసర్‌కి హాట్స్ ఆఫ్ ఇలాంటి యంగ్ డైరెక్టర్స్‌కి ఛాన్స్ ఇచ్చినందుకు. నేను కర్మ ని నమ్ముతాను.




## "దిల్ రూబా"లో సరికొత్త ప్రేమ కథను చూస్తారు

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ నిర్మా తలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు విశ్వకరుణ్. మా స్వస్థలం తాడేపల్లి గూడెం, భీమవరంలో చదువుకున్నాను. చిన్నప్పటి నుంచి సినిమాల మీద ఆసక్తి ఉండేది. థియేటర్స్ లో మూవీస్ రెగ్యులర్‌గా చూస్తుండేవాడిని. అలాగే పుస్తకాలు చదవడం చాలా ఇంట్రెస్ట్. నేను తెరపై చూసిన స్టార్స్, సినిమాలు నన్ను ప్రభావితం చేశాయి. అలా సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేశాను. స్నేహితుడి ద్వారా నల దమయంతి అనే మూవీకి రైటింగ్ సైడ్ వర్క్ చేశాను. ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఆ తర్వాత విజయేంద్రప్రసాద్ రాసిన జాగ్వార్ మూవీకి వర్క్ చేశా. అలాగే దిల్ రాజు బ్యానర్ లో రైటింగ్ డిపార్ట్ మెంట్‌లో పనిచేశాను. ఇలా జర్నీ సాగుతుండగా..ఓ రోజు కిరణ్ అబ్బవరంకి ఓ కథ చెప్పి కథ వరకు ఇచ్చేదామని వెళ్లాను. ఆయన కథ విని నచ్చలేదు గానీ నువ్వు కథ చెప్పిన విధానం బాగుంది. మరో మంచి సబ్జెక్ట్ ట్రై చేయి అన్నారు. అలా కొంతకాలం తర్వాత దిల్ రూబా కథను వినిపించా. కిరణ్ గారు వెంటనే మనం ఈ మూవీ చేస్తున్నాం బ్రదర్ అని అన్నారు. అలా దిల్‌రూబా మూవీ సెట్స్ మీదకు వెళ్లింది. కిరణ్ అబ్బవరం దిల్ రూబా మూవీకి ఇచ్చిన సపోర్ట్ ను మర్చిపోలేను. దర్శకుడిగా నేనే అన్ని క్రాఫ్టులు చూసుకోవాల్సిన టెన్షన్ ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో టైమ్ తీసుకో బ్రదర్..బాగా మూవీ చేయి అని ఎంకరేజ్ చేశారు. కిరణ్ దర్శకత్వంలో ఇన్వాల్వ్ అవుతారనేది తప్పు. నా వర్క్‌లో ఎప్పుడూ ఇన్వాల్వ్ కాలేదు. అయితే కెరీర్‌లో ఎదురు దెబ్బలు తిన్న ఎవరికైనా మంచి మూవీ చేయాలనే భయం ఉంటుంది. అందుకే ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుంటాం. కిరణ్ చేసేది అదే. క మూవీ సక్సెస్ తర్వాత మరింత గ్రాండియర్‌గా దిల్ రూబాను తీసుకు రావాలని అనుకున్నాం ఆ క్రమంలో కొన్నిమార్పులు చేశాం గానీ మూలకథలో ఎలాంటి ఛేంజెస్ చేయలేదు.



## 'టుక్ టుక్' ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో పాట విడుదల

అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నేటి మన సినిమాలు హాలీవుడ్ సినిమాలతో పోటీపడుతున్నాయి. ప్రేక్షకులు కంటెంట్‌తో పాటు తమను అబ్బురపరిచే సాంకేతిక పరిజ్ఞానం వైపు కూడా మొగ్గు చూపుతున్నారు. అందుకే మన దర్శక నిర్మాతలు ఎప్పటికప్పుడూ కొత్త సాంకేతిక పరిజ్ఞానంను మన సినిమాల్లో వాడుతుంటారు. తాజా ఇలాంటి ఓ సరికొత్త ప్రయోగం చేసింది టుక్ టుక్ చిత్ర టీమ్. తొలిసారిగా ఇండియన్ సినిమా చరిత్రలోనే తొలి సారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో సినిమాకు సంబంధించిన ఓ పాటను చిత్రీకరించారు. ఇది ఇండియన్ సినిమాలోనే తొలిసారి. 'ఏలా అల తీపికోరే పూలతోట' అనే కొనసాగే ఈపాట విజులవ్స్ ఏఐ టెక్నాలజీతో ఎంతో అందంగా, స్టనింగ్ విజువల్స్ బ్యూటీఫుల్‌గా జనరేట్ చేశారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ సాహిత్యం అందించిన పాటకు సంగీత దర్శకుడు సంతు ఓంకార్ స్వరాలు అందించారు. ఏఐ ఈ పాటను బ్యూటిఫుల్‌గా పిక్చరైజ్ చేసింది. హర్షరోషన్, కార్తికేయదేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దర్శకుడు మాట్లాడుతూ 'ఏ ఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ ఈ పాటను ఎంజాయ్ చేస్తారు. ఇలాంటి టెక్నాలజీని సినిమాల్లో తొలిసారిగా మా సినిమాకు వాడటం గర్వంగా ఉంది. సినిమా కూడా ఓ న్యూకాన్సెప్ట్‌లో ఉంటుంది. ఫాంటసీతో పాటు కొన్ని మ్యాజికల్ ఎలిమెంట్స్ చిత్రంలో ఉంటాయి. అవి ఆడియన్స్‌కు థ్రిల్లను కలిగిస్తాయి. ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.